
18 వ వసంతంలోకి
నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
శుక్రవారం 21 మార్చి 2025 పేజీలు 15







# విద్యపై ప్రత్యేక దృష్టి

## పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్‌లను పరిశీలించిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః విద్యారంగం ప్రాముఖ్యతను గుర్తించి ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టిని సారించిందని, పదవ తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలని రాష్ట్ర బి.సి. సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం సికింద్రాబాద్‌లోని నల్లగుట్ట,బాలంరాయి ప్రభుత్వ బాలురతో ఉన్నత పాఠశాలలో ఎఫ్.ఎల్.ఎన్.,ఏ.ఎక్సెల్ ల్యాబ్,సైన్స్ ల్యాబ్‌లను హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితోకల్సి పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సంవత్సరం మొత్తం చదివిందికాదు,పరీక్షల్లో అనుసరించే ఆ మూడు గంటలు ఎంతో కీలకమని ఆయన విద్యార్థులకు సూచించారు. అనంతరం రాష్ట్ర మంత్రి ప్రత్యేకంగా ఆరవ తరగతి విద్యార్థులతో మాట్లాడి,వారిలో ఉన్న ఇంగ్లీషు,హిందీ భాషలోనున్న స్కిల్స్‌ను పరిశీలించి బాగా చదువుకోవాలన్నారు. చదివే స్కిల్స్,రాసే స్కిల్ంస, ఏదైనా సమస్య వచ్చినప్పుడు ఏలా ఏదుర్కొవాలో వారికి తగిన అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని, ప్రభుత్వం విద్యకు పెద్దపీటం వేస్తుందని, ఎ.ఐ. ఆధారిత కంప్యూటర్ ల్యాబ్‌ద్వారా విద్యార్థుల పర్ఫామెన్‌ను ఏప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,డి.ఈ.ఓ. ఆర్. రోహిణి,సికింద్రాబాద్ డివిజన్ ఆర్డీవో పి. సాయిరాం, విద్యాశాఖాధికారులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### బిజెపి, కాంగ్రెస్

## కార్పోరేటర్ల తీరు మారాలి

- ఎల్బీనగర్ సమగ్రాభివృద్ధికి 95 శాతం నిధులు తీసుకువచ్చింది ఎమ్మెల్యే దేవిరెడ్డి
- అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలకు అందరిని పిలిచి కొబ్బరికాయలు కొట్టించిన ఘనత దేవిరెడ్డి ది
- అభివృద్ధి చేసిన సుధీర్‌రెడ్డిపై బురద చల్లేందుకే ప్రోటోకాల్ పేరుతో రభస
- అజ్ఞానంతో మాట్లాడుతున్న కార్పోరేటర్లు తీరు మార్చుకోవాలి
- కార్పోరేటర్ల తీరును ఖండించిన బి.ఆర్.ఎస్ మాజీ కార్పోరేటర్లు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఅభివృద్దే లక్ష్యంగా, ప్రజా సంక్షేమామే ధ్యేయంగా ఎల్బీనగర్ నియోజకవర్గం సమగ్రాభివృద్ధి కోసం నిరంతరంప్రజల మధ్యలో ఉంటు అభివృద్ధి ప్రధాతగా నియోజకవర్గం ప్రజల మన్ననలు పొందుతున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిపై బురద జల్లేందుకే బిజెపి కార్పోరేటర్లు ప్రోటోకాల్ పేరుతో రభస చేయడం హేయమైన చర్య అని బి.ఆర్.ఎస్ మాజీ కార్పోరేటర్లు తెలిపారు. కావాలని కొంత మంది బిజెపి కార్పోరేటర్లు పని గట్టుకొని అభివృద్ధి పనుల కు తమను ఆహ్వానించడం లేద ంటు ప్రోటోకాల్ పేరుతో మిగతా 2లో

## బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్న ఆరుగురు ప్రముఖ నటులు

- రానా, ప్రకాశ్ రాజ్, విజయ్ దేవరకొండపై కేసులు నమోదు
- సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్లు సహా మొత్తం 25 మందిపై కేసులు నమోదు చేసిన మియాపూర్ పోలీసులు



మియాపూర్,మేజర్ న్యూస్ : గత కొద్ది కాలంగా ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ బెట్టింగ్ యాప్స్ పై వరుస పోస్టులు చేస్తూ..బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్న సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్ల పై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఇప్పటికే , ఇమ్రాన్, భయ్యా సందీప్, హర్ష సాయి పై కేసులు నమోదు అయిన విషయం తెలిసిందే. అలాగే బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్న విష్ణు ప్రియ, యాంకర్ శ్యామల, రితూ చౌదరి లాంటి యాక్టర్స్ తో పాటు మరి కొంతమంది పై పంజాగుట్ట పోలీసులు ఇటీవల కేసులు నమోదు చేశారు. మిగతా 2లో

## గంగారం పెద్ద చెరువును సందర్శించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్



చందానగర్,మేజర్ న్యూస్ : గంగారం పెద్ద చెరువు కబ్జాలపై పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ చేసిన ఆరోపణలపై గురువారం హైడ్రా కమిషనర్ రంగనాథ్.. రెవెన్యూ, జిహెచ్ఎంసి, ఇరిగేషన్ విభాగాల అధికారులతో కలిసి చెరువును సందర్శించారు. చెరువులో మట్టిని నింపుతుంటే అధికారులు ఏం చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా చెరువులో మట్టినింపుతూ.. ఆక్రమణలకు పాల్పడుతున్న వారిపై చందానగర్ పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.కబ్జాదారులు ముందుగా మట్టిని నింపి అటుపై ఆక్రమణలతో నిర్మాణాలు చేపడుతున్నారన్నారు. మిగతా 2లో


# బిజెపి, కాంగ్రెస్ కార్పోరేటర్ల తీరు మారాలి


**మొదటి పేజీ తరువాయి :** రభస చేస్తున్నారని పని గట్టుకొని ఎమ్మెల్యేపై ఆరోపణలు చేస్తున్నారని ఇది మానుకోవాలని లేని పక్షంలో ప్రజా క్షేత్రంలో తగిన గుణపాఠం తప్పదని గురువారం వనస్థలిపురం మాజీ కార్పోరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ కార్పోరేటర్లు జిట్టా రాజశేఖర్‌రెడ్డి, సామ తిరుమల్‌రెడ్డి, పద్మానాయక్, జిన్నారం విఠల్‌రెడ్డి, సాగర్‌రెడ్డిలు హెచ్చరించారు. గత అయిదారు సంవత్సరాల కాలంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి నియోజకవర్గం అభివృద్ధి కోసం అనేక నిధులు తీసుకవచ్చి పలు అభివృద్ధి కార్యక్రమాలలో డివిజన్ల వారిగా అందరి కార్పోరేటర్లను పిలవడం జరిగిందని, అందులో కొంతమంది కార్పోరేటర్లు అతి తెలివిగా వారికి సమాచారం ఇచ్చినా కూడా రాకపోగా మరుసటి రోజు తమకు సమాచారం ఇవ్వలేదని సోషల్ మీడియాలో ప్రకటనలు చేస్తు అబద్దాలు మాట్లాడి మళ్లీ శంఖుస్థాపన చేయడానికి ప్రయత్నించడం హేయమైన చర్య అన్నారు. రాబోయే జిహెచ్ఎమ్‌సి ఎన్నికల్లో లబ్ది పొందాలనే నెపంతో ఇపుడు తెరపైకి ప్రోటోకాల్ అనే వివాదాన్ని లేవ నెత్తడం జరుగుతుందన్నారు. మన్సూరాబాద్ డివిజన్ వీరన్నగుట్ట కుసంబంధించి దాదాపు 5 కోట్ల రూపాయల హెచ్ఎమ్‌డిఎ నిధులు, బాలాజీనగర్ కాలనీ పార్కు అభివృద్ధికి హెచ్ఎమ్‌డిఎ నిధులు, నాగోల్ ముక్తిఘాట్‌కు, బిఎన్‌రెడ్డినగర్, హస్తినాపురం, కొత్తపేట ప్రాంతాల్లో అభివృద్ధికి ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రె డ్డి జిహెచ్ఎమ్‌సి, హెచ్ఎమ్‌డిఎల నుండి నిధులు మంజూరు చేయించి అభివృద్ధి పనులకు అందరిని పిలిపించి కొబ్బరికాయలు కొట్టించిన విషయాన్ని కార్పోరేటర్లు గుర్తు చేసుకోవాలని దమ్ముంటే చర్చకు రావాలని సాక్షాలు చూపిస్తామని మాజీ కార్పోరేటర్లు సవాల్ విసిరారు. కోట్ల రూపాయల నిధులు తెప్పించి అభివృద్ధి చేసిన పార్కులను ప్రారంభించకుండా అడ్డుకుంటున్న కాంగ్రెస్ ను కార్పోరేటర్లు ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. ఎల్బీనగర్‌లో పూర్తి అభివృద్ధి సుధీర్‌రెడ్డి ద్వారానే జరిగిందని, ఈ 5 సంవత్సరాలలో బిజెపి కార్పోరేటర్లు తెచ్చింది కేవలం 5 శాతం నిధులుమాత్రమేనన్నారు. బిజెపి కార్పోరేటర్ల అవినీతి బండారాలు ఎక్కడ బయటపడతాయోనని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అనేక రకాలుగా సామాజిక వర్గాలను ప్రేరేపించి ఆరోపణలు చేస్తు పబ్బం గడుపుకుంటున్నారని మాజీ కార్పోరేటర్లు విమర్శించారు. ఆక్సీజన్ పార్కు గురించి కాంగ్రెస్ నాయకుల మీద ఒత్తిడి తేవ డం లేదన్నారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు కుమ్మక్కై మీ ఇద్దరి హనీమూన్ ధ్యలో ప్రజలను అనేక రకాలుగా తప్పు దోవ పట్టిస్తున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం కొత్త అధ్యక్షుడిని అని చెప్పుకునే నాయకుడు ఎన్జీఓస్‌కాలనీ విషయ లో కాంగ్రెస్ నాయకులు మధుయాష్కి ఇంటికి వెళ్లి ఫిర్యాదు చేసిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. చంపాపేట్ కార్పోరేటర్ తన కొడుకు వివాహం నేపధ్యంలో ఫంక్షన్ హాల్ విషయం కోసం రెండు నెలలు మధుయాష్కి ఇంటికి తిరిగిన మాట వాస్తవం కాదా అని వారు ప్రశ్నించారు. ప్రజలను అనేక రకాలు గా తప్పుదోవ పట్టిస్తున్న వీటిపై ప్రజలే స్పందిస్తారని, ఎమ్మెల్యే దేవిరెడ్డి పై పిచ్చి పిచ్చి ఆరోపణలు చేస్తే ఎట్టి పరిస్థితుల్లో ఊరుకునేది లే దని ఈ సందర్భంగా బిజెపి కార్పోరేటర్లను ఉద్దేశించి మాజీ కార్పోరేటర్లు జిట్టా రాజశేఖర్‌రెడ్డి, సామ తిరుమల్‌రెడ్డి, పద్మానాయక్, జిన్నారం విఠల్‌రెడ్డి, సాగర్‌రెడ్డి లు హెచ్చరించారు. ఈ సమావేశంలో బి.ఆర్.ఎస్ నాయకులు చెరుకు ప్రశాంత్‌గౌడ్, శ్రీనివాస్, కుంచాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

### గంగారం పెద్ద చెరువును సందర్శించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్

**మొదటి పేజీ తరువాయి :** చెరువుల ఆక్రమణలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ చెరువు కబ్జాలపై చేసిన ఆరోపణల నేపథ్యంలో పరిశీలిస్తున్నట్లు ఆయన అన్నారు. చెరువులోని కబ్జాలపై పూర్తి వివరాలు తెలుసుకుని, తొలగించి అందుబాటులోకి తీసుకు వస్తామన్నారు. హైడ్రా కమిషనర్ తోపాటు చందానగర్ కార్పొరేటర్ మంజుల రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్న ఆరుగురు ప్రముఖ నటులు





**మొదటి పేజీ తరువాయి :** తాజాగా మియాపూర్ పోలీసులు మరో అడుగు ముందుకు వేశారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్న సినీ హీరోలు దగ్గుబాటి రానా, విజయ్ దేవరకొండ(ా), మంచు లక్ష్మీ, ప్రకాష్ రాజ్, ప్రణీత, నిధి అగర్వాల్ లపై మియాపూర్ వాసి ప్రమోద్ శర్మ ఫిర్యాదు మేరకు పోలీసులు చర్యలు చేపట్టారు. ఈ మేరకు మియాపూర్ పోలీసులు బుధవారం రోజు కేసులు నమోదు చేశారు. వారి పై ఎఫ్ఐఆర్ నెంబర్ 393/2025 కింద కేసులు నమోదు కాగా సెక్షన్లు 318 (4) 112, రెడ్ విత్ 49 బీఎన్ ఎస్ 3,3(ఏ) 4, టీఎస్ జీఎ,66-డి ఐటీఏ 2000-2008 సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు.

# తెలంగాణ సంస్కృతిని పరిచయం చేసే సువర్ణావకాశం

## అందాల పోటీలను మహిళా సాధికారతకు ప్రతీకగా చూడాలి

## రాజకీయ కోణంలో మిస్ వరల్డ్ పోటీలను చూడటం సరికాదు - మంత్రి జూపల్లి కృష్ణారావు





హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో ; ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే 72వ మిస్ వరల్డ్ పోటీలకు తెలంగాణ ఆతిథ్యం ఇవ్వడం ఆనందంగా ఉందని, ఫ్యూచర్ సిటీగా ఎదుగుతున్న విశ్వనగరం హైదరాబాద్.. ఈ ఈవెంట్ కు వేదికగా నిలవడం గర్వంగా ఉందని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బేగంపేట్ టూరిజం ప్లాజాలో గురువారం మిస్ వరల్డ్ పోటీలకు చెందిన ప్రీ ఈవెంట్ ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, టీజీటీడీసీ ఛైర్మన్ పటేల్ రమేశ్ రెడ్డి, టూరిజం సెక్రటరీ స్మిత సబర్వాల్, మిస్ వరల్డ్ లిమిటెడ్ సీఈఓ జూలియా మోర్లీ, 2024 ప్రపంచ సుందరి క్రిస్టినా పిజ్కోవా, పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి, భాషా, సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు. అతిథులకు వేద మంత్రాలతో పూర్ణకుంభం స్వాగతం పలికారు. అనంతరం విగ్నేశ్వర పూజ చేసి, అతిథులందరికి వేదాశీర్వచనం చేశారు. ప్రారంభంలో పేరిణి నాట్య కళాకారులతో హారతినిచ్చి, తిలకధారణతో పలికిన ఆహ్వానం అందరిని ఆకట్టుకుంది. ఫిలిగ్రి వెండి వస్తువులు, చేర్యాల నఖాషి చిత్రాలను కళాకారులు ప్రదర్శించారు. ప్రసిద్ధిగాంచిన పోచంపల్లి చేనేత పట్టు వస్త్రాలను అక్కడికక్కడే మగ్గంపై నేసి చూపించడం అంతర్జాతీయ మీడియాను అధికంగా ఆకర్షణగా నిలిచింది. తెలంగాణ పర్యాటక శాఖ వెబ్ సైట్ ను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ... సంస్కృతి, సంప్రదాయాలకు తెలంగాణ నెలవని, ప్రపంచానికి తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆహారం, పర్యాటక అందాలను తెలియజేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. మిస్ వరల్డ్ పోటీల నిర్వహణ సిఎం రేవంత్ రెడ్డి ఆలోచన నుంచి వచ్చిందని, తెలంగాణ జానపద కళలను తెలియజేయడం, చారిత్రక, వారసత్వ కట్టడాలు, ప్రసిద్ధ దేవాలయాలు, ప్రకృతి రమణీయ ప్రదేశాలను దర్శించేలా చేయడంతో పాటు తెలంగాణ, హైదరాబాద్ రుచులను పరిచయం చేసేందుకు ఇదో అద్భుత అవకాశంగా భావిస్తున్నామని చెప్పారు. ప్రపంచ సుందరి పోటీలను తెలంగాణ సంస్కృతి సొగసులు అద్దేలా, భారతీయ వారసత్వ మూలాలతోనే వీటిని నిర్వహిస్తామని స్పష్టం చేశారు. మిస్ వరల్డ్ పోటీల నిర్వహణ చరిత్రాత్మకమని, వేలాది ఏళ్ల చరిత్ర ఉన్న కొత్త రాష్ట్రంలో కొత్త కార్యక్రమం జరుగుతోందని, మహిళల ఆత్మ సౌందర్యాన్ని సెలబ్రేట్ చేయడం మిస్ వరల్డ్ పోటీల ఉద్దేశమని, సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర గొప్పదని వెల్లడించారు. దక్షిణ కొరియాలో స్క్విడ్ గేమ్, బీటీఎస్ బ్యాండ్ లాంటివి ఆ దేశానికి ఎంతో ఉపయోగపడ్డాయని, ఈ కార్యక్రమం ద్వారా తెలంగాణకు పేరు ప్రఖ్యాతులతో పాటు ఆర్థికంగానూ వృద్ధి సాధిస్తుందని భావిస్తున్నామని తెలియజేశారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు, ప్రపంచస్థాయి పెట్టుబడులు ఆకర్షించేందుకు ఇది మంచి అవకాశమని, రాష్ట్ర ఆదాయం కూడా పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అందాల పోటీలను మహిళా సాధికారతకు ప్రతీకగా చూడాలి. ప్రభుత్వంపై విమర్శలకు, రాజకీయ కోణంలోనే మిస్ వరల్డ్ పోటీలను చూడటం సరికాదని హితవు పలికారు. మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ సాధారణంగా ఆతిథ్య రాష్ట్రంతో 50-50 భాగస్వామ్య నమూనాను అనుసరిస్తుందని, ఈ పోటీలకు రూ. 55 కోట్లు అంచనా వ్యయం కాగా రూ. 27 కోట్ల రాష్ట్ర ప్రభుత్వం భరించాల్సి ఉంది, మిగిలిన సగం నిధులను నిర్వాహకులు సమకూరుస్తారని, అయితే ఈ ఈవెంట్ లో స్పాన్సర్స్ ను భాగస్వాములు చేస్తున్నందు వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై ఆర్థిక భారం పడదని, పర్యాటక అభివృద్ధి సంస్థ రూ. 5 కోట్లు మాత్రమే వెచ్చిస్తుందని, మిగితా నిధులు స్పాన్సర్స్ నుంచి సమకూరుతాయని వివరించారు. మిస్ వరల్డ్ పోటీల నిర్వహణ వల్ల తెలంగాణలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు పెట్టుబడులను ఆకర్షించవచ్చని తెలిపారు. సుమారు 140 దేశాల వారు ఇక్కడికి వస్తారని ప్రపంచ దృష్టి తెలంగాణ రాష్ట్రంపై పడుతుందని వివరించారు. అందాల పోటీలు అంటే ఇంకో కోణంలో చూడొద్దని ఇది ఎంతో మంది అమ్మాయిలకు, మహిళలకు, మనోధైర్యం, సంకల్పం ఇస్తుందని మంత్రి జూపల్లి పేర్కొన్నారు. నమస్తే ఇండియా అంటూ 2024 ప్రపంచ సుందరి క్రిస్టినా పిజ్కోవా పలకరించింది. అతిథులు చాలా గొప్పగా స్వాగతం చెప్పారని అన్నారు. తన ప్రయాణంలో, తన హృదయంలో భారతదేశానికి చాలా ప్రాధాన్యత ఉందని తెలిపారు. భారత కల్చర్, ఆర్ట్స్ చాలా గొప్పగా ఉంటాయని వివరించారు. భారతదేశం చాలా ఇన్స్పైరింగ్ అని అన్నారు. భారత్ విలువలను బోధిస్తుందని.. భిన్నత్వంలో ఏకత్వానికి ఎంతో గొప్ప భావన ఉందని చెప్పుకొచ్చారు. ఎన్నో భాషలు ఉన్నా అంత ఒక్కటిగా ఉండటం భారతదేశం స్ఫూర్తి అని పేర్కొన్నారు. మిస్ వరల్డ్ పోటీలు కూడా అంతే భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అని చెప్పారు.. యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని సందర్శించడం మంచి అనుభూతిని ఇచ్చిందని, ఈ జర్నీ తనకు ఎప్పటికీ గుర్తుండి పోతుందని క్రిస్టినా పిజ్కోవా పేర్కొన్నారు. తెలంగాణ త్రిలింగ దేశంగా ప్రాముఖ్యతను కలిగి ఉందని పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్ తెలిపారు. ఈ ప్రాంతానికి వేలాది ఏళ్ల చరిత్ర ఉందని ఉద్ఘాటించారు. యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప, వేయి స్థంభాల గుడి, గోల్కొండ, కాకతీయ కోటలు, చార్మినార్ లాంటి ఎన్నో గొప్ప కట్టడాలు ఇక్కడ ఉన్నాయని అన్నారు. మే నెలలో జరుగనున్న మిస్ వరల్డ్ పోటీలను తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా నిర్వహించనున్నామని చెప్పారు. మెడికల్ టూరిజంలో తెలంగాణకు ఎంతో ప్రాముఖ్యత ఉందని అన్నారు. సినిమా, ఆహార రంగాల్లో తెలంగాణకు పెట్టింది పేరని పేర్కొన్నారు.

# ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విద్యార్థులకు మంచి భవిష్యత్తు

## ఆతిథ్య ఉపన్యాసంలో పేర్కొన్న స్పేస్ సిస్టమ్స్ ఇంజనీర్ ధనీష్ అబ్దుల్ ఖాదర్





హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: పరిశ్రమకు అవసరాలకు తగ్గట్టు ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విద్యార్థులు నైపుణ్యాలను అలవరచుకుంటే, ఆ రంగంలోనే లెక్కకు మిక్కిలిగా ఉపాధి అవకాశాలున్నాయని బెంగళూరులోని ఎస్ఎస్ టెక్నాలజీస్ స్పేస్ సిస్టమ్స్ ఇంజనీర్ ధనీష్ అబ్దుల్ ఖాదర్ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఏరోనాటిక్స్,స్పేస్, డిఫెన్స్ లో విజయవంతమైన కెరీర్ కోసం డిజైన్ ఇన్నోవేషన్ అనే అంశంపై గురువారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. చైనా ఉత్పత్తులు, యాప్ లపై భారత ప్రభుత్వం నిషేధం విధించాక స్వదేశీ ఉత్పత్తికి ముందుకు రావడం ఏరోస్పేస్,రక్షణ రంగాలలో గణనీయమైన అవకాశాలను సృష్టించిందని ధనీష్ చెప్పారు. విశ్వవ్యాప్తంగా ఉన్న పలు ప్రముఖ కంపెనీలు తామే స్వయంగా,లేదా భారతీయ కంపెనీల భాగస్వామ్యంతో భారతదేశంలో తయారీ యూనిట్లను స్థాపించడాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. రక్షణ రంగ పరిశోధన అభివృద్ధి సంస్థ (డీఆర్ డీఎల్), దాని అనుబంధ సంస్థలు దేశీయంగా రక్షణ ఉత్పత్తులను ఆవిష్కరించడానికి, తయారు చేయడానికి కేంద్ర ప్రభుత్వం మద్దతు ఇస్తోందని ధనీష్ చెప్పారు. రానున్న ఐదేళ్లలో రక్షణ రంగంలో పరిశోధన, ఆవిష్కరణల కోసం దాదాపు రూ.499 కోట్ల బడ్జెట్ ఆమోదించినట్టు రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. సాంకేతిక భాగస్వామ్యం ద్వారా మనదేశంలో రక్షణ ఉత్పత్తుల ఉత్పత్తిని సులభతరం చేయడానికి ప్రభుత్వం ఇతర దేశాలతో అనేక అవగాహనా ఒప్పందాలు కుదుర్చుకుందన్నారు. దీంతో దేశవ్యాప్తంగా రక్షణ కారిడార్లు, ఏరోస్పేస్ పార్కులు నెలకొల్పుతున్నట్టు ఆయన పేర్కొన్నారు. బోయింగ్, ఎయిర్ బస్, లాక్ హీడ్ మార్టిన్, సఫ్రాన్ వంటి ప్రముఖ ఏరోస్పేస్, రక్షణ సంస్థలతో అనేక రాష్ట్ర ప్రభుత్వాలు అవగాహనా ఒప్పందాలు కుదుర్చుకున్న విషయాన్ని కూడా ఆయన ప్రస్తావించారు.గుజరాత్లో ప్రతిపాదిత ఎయిర్ బస్–టాటా విమానాల తయారీ సౌకర్యం, రక్షణలో భారతదేశంలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడిని (ఎఫ్డీఐ) పొందే ధీరూభాయ్ అంబానీ ఏరోస్పేస్ పార్క్,హైదరాబాద్ లో తయారవుతున్న బోయింగ్ విడిభాగాలు, జీఎంఆర్ ఏరోస్పేస్ పార్కులో దేశంలోనే అతి పెద్ద విమాన ఇంజన్ నిర్వహణ, మరమ్మతు, ఓవర్ హాలింగ్ (ఎంఆర్వో) సౌకర్యాన్ని ఫ్రెంచ్ ఏరోస్పేస్ దిగ్గజం సఫ్రాన్ ఏర్పాటు చేయడం,ఏరోస్పేస్–రక్షణ రంగ తయారీకి ప్రధాన కేంద్రంగా తెలంగాణ ఎదుగుతున్న కీలక పరిణాలను ధనీస్ వివరించారు. ఈ పరిణామాలు ఏరోస్పేస్, రక్షణ రంగాలలో నైపుణ్యం కలిగిన నిపుణులకు పెరుగుతున్న డిమాండ్ ను సూచిస్తోందని చెప్పారు. తొలుత, ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎండీ.అక్తర్ ఖాన్ అతిథిని పరిచయం చేసి, సత్కరించారు. ఈ ఉపన్యాస కార్యక్రమంలో ఏరోస్పేస్ ఇంజనీరింగ్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో హిందీ భాషాభివృద్ధికి కేంద్రం చొరవ చూపాలి

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలుగు రాష్ట్రాల్లో హిందీ భాష అభివృద్ధికి చర్యలు తీసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని హిందీ ప్రచార సభ హైదరాబాద్ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు హిందీ ప్రచార సభ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి ఎస్. గైబువల్లి నేతృత్వంలో ప్రతినిధి బృందం ఢిల్లీలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్, కేంద్ర విమానయాన శాఖ సహాయ మంత్రి రామ్మోహన్ నాయుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్,కృష్ణయ్య తదితరులను వేరువేరుగా కలిసి వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలుగు రాష్ట్రాల్లో హిందీ భాషాభివృద్ధికి గాను పాఠశాల స్థాయి నుంచి హిందీ ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టాలని కోరారు. కేజీబీవీ, మోడల్ స్కూల్ లలో ఒక్క పీజీటీ పోస్టు కూడ లేదని, సంక్షేమ గురుకుల పాఠశాలల్లో హిందీ పోస్టులు లేవని, ఇంటర్మీడియట్, డిగ్రీ , పీజీ కళాశాలల్లో హిందీ అధ్యాపకుల పోస్టులు లేవని, విశ్వవిద్యాలయలలో హిందీ విభాగాలు లేవని గుర్తు చేశారు . దీనిని దృష్టిలో పెట్టుకుని హిందీ ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ప్రొఫెసర్ల నియామకాలు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. అదే విధంగా దక్షిణ భారతదేశంలో హిందీ భాషకు సంబంధించిన ఎలాంటి కార్యక్రమాలు హిందీ ప్రచార సభ హైదరాబాద్ కు అప్పగిస్తే సమర్థవంతంగా నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. మే మాసంలో నిర్వహించనున్న హిందీ ప్రచార సభ హైదరాబాద్ 90వ వార్షికోత్సవ వేడుకలకు హాజరుకావాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రులు స్పందిస్తూ హిందీ భాషేతర రాష్ట్రాల్లో 90 ఏళ్లుగా హిందీ ప్రచార సభ ద్వారా కార్యక్రమాలు నిర్వహిస్తుండడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హిందీ ప్రచార సభ హైదరాబాద్ అధ్యక్షుడు ప్రొఫెసర్ చంద్రదేవ్ కావ్డే , కన్వీనర్ శ్రీ ఎతికాంత్ భారతి, న్యాయ సలహాదారుడు జె. వెంకట రామ నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు..



# ఆర్టీసీ సంస్థకు అదనపు నిధులు ఎక్కడా?

- ఈ బడ్జెట్ లో కూడా ఆర్టీసీ కార్మికులకు నిరాశేనా
- ఆర్టీసీకి బడ్జెట్‌లో 3% అదనంగా నిధులు కేటాయించాలి– ఎస్‌డబ్ల్యూయు ప్రధాన కార్యదర్శి కే రాజి రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : గత సంవత్సరం బడ్జెట్ కన్నా నేడు ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణ ఆర్టీసీకి అదనంగా కేటాయించపోవడం వలన తెలంగాణ ఆర్టీసీ కార్మికుల పెండింగ్ సమస్యలు పరిష్కారం అయ్యే పరిస్థితి లేదని ఎస్ డబ్ల్యూ యు ప్రధాన కార్యదర్శి కే రాజి రెడ్డి అన్నారు. కాబట్టి బడ్జెట్ లో సవరణ చేసి 3% నిధులు ఆర్టీసీకి కేటాయించాలని టీజీ ఎస్ ఆర్ టి సి స్టాఫ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ రాష్ట్ర ప్రభుత్వాని డిమాండ్ చేస్తుంది.మహాలక్ష్మి పథకానికి మరియు విద్యార్థులకు ఇతరత్ర ఇస్తున్న మోత్తం రాయితీలను కలువుకుని బడ్జెట్ లో మొత్తం 4084 కోట్లే కెటాయించడం సమంజసంగా లేదన్నారు. విద్యుత్ బస్సుల వలన ఆర్టీసీకీ నష్టాలే మరియు మండల మహిళా సమాఖ్యలకు బస్సులకు 5% మిత్తి అధనంగా చెల్లించడం వలన ఆర్టీసీ పై అదనంగా వడ్డీ భారం పడుతుందన్నారు. మహాలక్ష్మి పథకం వలన పెరిగిన ప్రయాణికుల సంఖ్య అనుగుణంగా బస్ లు పెంచడానికి సంస్థకు నిధులు కేటాయించలేదన్నారు.ఆర్టీసీ నుండి రిటైర్ అయిన కార్మికులకు టెర్మిన లీవ్ ఎనకాష్ మెంట్ 2022 ఎప్రిల్ నుండి చెల్లించలేదు. 2017 పే స్కేల్ ఆరియర్స్ చెల్లిచాలి, 2021 పేస్కేల్ అమలు చేయాలి. మరొక పే స్కేల్ 2025 ఏప్రిల్ 1 నుండి అమలు కావలసి ఉన్నది. అందుకే ఆర్టీసీకి కి కెటాయించిన డబ్బుల వలన పరిష్కారం కావు కాబట్టి బడ్జెట్ లో 3% నిధులను కేటాయించాలని ఎస్ డబ్ల్యూ యు ప్రభుత్వానికి కోరుతున్నది. ప్రభుత్వం వచ్చిన 15 నెలల కాలంలో సుమారు 3000 మంది కార్మికులు రిటైర్ అయితే ఒక్కరిని కూడా కొత్త గా రికట్మెంట్ చేయలేదు, కొంత మంది సర్వీస్ లో ఉండి చనిపోయిన మరియు మెడికల్ అన్ ఫిట్ అయిన కుటుంబాలకు సుమారు1000 మందికి ఉద్యోగాలు ఇచ్చారు. 3040 మందిని గత పార్లమెంట్ ఎన్నికల కోడ్ అయిపోగానే రికట్ చేస్తామని చెప్పి ఇప్పటి వరకు రికట్మెంట్ చేయలేదన్నారు. ఈ సమస్యలన్నిటికీ పరిష్కారం కావాలంటే బడ్జెట్లో ఆర్టీసీకి నిధులు అదనంగా కేటాయించాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# బీసీల రిజర్వేషన్ల అమలకు జీవో జారీ చేయాలి

## నేషనల్ పొలిటికల్ జస్టిస్ పార్టీ చైర్మన్ నారగోని విజ్ఞప్తి




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లకు అసెంబ్లీలో చట్టం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, దాని అమలుకు జీవో జారీ చేసినప్పుడే బీసీలకు న్యాయం జరుగుతుందని నేషనల్ పొలిటికల్ జస్టిస్ పార్టీ చైర్మన్ నారగోని పేర్కొన్నారు. గురువారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన మీడియా సమావేశంలో ఇతర బీసీ సంఘాల ప్రతినిధులతో కలిసి ఆయన మాట్లాడారు. అసెంబ్లీలో రిజర్వేషన్ల బిల్లుకు చట్టం చేసినంత మాత్రాన కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత తీరలేదని చెప్పారు. చట్టం అమలులో కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లోపించిందని, కుట్రతో కేంద్ర ప్రభుత్వాన్ని దోషిగా నిలిపేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నాడని చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రాలు రిజర్వేషన్లను అమలు చేసుకోవచ్చని, ఎవరైనా కోర్టులకెళ్తే ఆయా వర్గాల జనాభా లెక్కలు చూపించి రాష్ట్రాల్లో అమలు చేసుకోవచ్చుననే నిబంధన ఉన్నట్లు తెలిపారు. కాంగ్రెస్ లో బీసీలకు అన్యాయం జరుగుతుందని ఆవేదన చెందారు. 17 మంత్రి పదవుల్లో బీసీలకు ఎనిమిది రావాలన్నారు. కానీ ఉన్నది ఇద్దరేనని ఆవేదన చెందారు. శాఖల కేటాయింపుల్లో సైతం బీసీల పట్ల వివక్షత కొనసాగుతుందన్నారు. దీనిపై ఢిల్లీలో రాహుల్ గాంధీ ఆఫీస్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తానని చెప్పారు. సామాజిక న్యాయం పేరిట రాహుల్ గాంధీ బీసీలకు అన్యాయం చేస్తున్నాడని అన్నారు. త్వరలో అఖిలపక్ష నేతలతో ఢిల్లీలో సమావేశం ఏర్పాటు చేసి నూతన ఫ్రంట్ ను బీసీల కోసం జత కడతామని వెల్లడించారు. వచ్చేనెల ఏప్రిల్ 14 15 16లలో బీసీల సమస్యలపై చర్చ వేదికలను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కన్వీనర్ నరసయ్య, జగదీష్ యాదవ్, గోపి, మహేశ్వర రావు, మామిడాల రాజులు, పరమేశ్వరి, శైలజ, ఆనందలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లి కోర్టు బార్ అసోసియేషన్

## ఎగ్జిక్యూటవ్ మెంబర్‌గా నామినేషన్ వేసిన అఖిలారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి కోర్టు బార్ అసోసియేషన్ ఈ నెల 27 న ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికలలో భాగంగా న్యాయవాది జె. అఖిలారావు సీనియ ర్ న్యాయవాదులు తన తోటి సహ చర న్యాయవాదులతో కలసి ఎగ్జిక్యూటివ్ మెంబర్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు జీపీ రాజేశ్వర్ రావు, నవనీత్ రావు, దండే శ్రీనివాస్ రావు, ప్రకాశ్ రావు, తాండ్రా రమేష్ గౌడ్, వినోద, ఆదిత్య, విష్ణువర్ధన్ రెడ్డి, రాధాకృష్ణ, యాదయ్య, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి మాజీ సర్పంచ్ ఎల్.ఎన్.రెడ్డి చేయుత



కడ్తాల్, మేజర్‌న్యూస్ (మార్చి 20): కడ్తాల మండల కేంద్రానికి చెందిన మంగళపల్లి రాఘవ గతకొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైద్రాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ మేరకు విషయం తెలుసుకున్న కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనర్సింహ్మారెడ్డి గురువారం చికిత్స పొందున్న రాఘవను పరామర్శించి ధైర్యం చెప్పినట్లు తెలిపారు.

IN THE COURT OF THE V
ADDL. SENIOR CIVIL JUDGE,
CITY CIVIL COURT,
At: HYDERABAD
O.S. No. 224 of 2025

Between:
Pramodh Kumar Jungay and another ...Plaintiffs
AND
Prasad Pavani and another ...Defendants

To,
All concern.

My clients, Mr. Pramodh Kumar Jungay and Mr. Dheeraj Jungay have filed a Civil Suit O.S. No. 224 of 2025 on the file of the Hon'ble V Senior Civil Judge, CCC, at Hyderabad to declare them as the Legal Heirs of their deceased parents, Late Sri Ambadas Jungay and Smt. N. Geetha Rani @ J. Geetha and the said suit stands posted to 25-04-2025. If any person/s has / have any objection for the above said relief. then they can tile their objections before the above said court on 25-04-2025 at 10:30 A.M., either personally or through his advocate, failing which the matter will be heard and disposed off as per law.

// BY THE ORDER OF THE COURT //
Sd/- S. PRASHANTH KUMAR,
V. SUDHAMSHU KUMAR
Advocates
Room No.24 to 26, 1st Floor,
Shri Rama Towers, Tilak Road,
Abids, Hyderabad - 500 001.
Cell: 9848225620, 9849102490

# సేవా కార్యక్రమాలతోనే నిజమైన సంతృప్తి



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ పంపిస్తుండా పంపి: సేవా కార్యక్రమాలతోనే నిజమైన సంతృాఎప్తి లభిస్తుందని నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప తెలిపారు. నిమ్స్ ఆసుపత్రి ప్రధాన గేటు వద్ద మంచుకొండ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఫౌండేషన్ వ్యవస్థాపకులు, చైర్మన్ మేనేజింగ్ ట్రస్టీ మంచుకొండ ప్రకాశం, డైరెక్టర్లు రవికుమార్, సురేందర్, వరుణ్ కుమార్, అరుణ్ కుమార్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంచుకొండ ప్రకాశం మాట్లాడుతూ, ఎంత సంపాదించినా రాని ఆనందం సమాజ సేవ ద్వారా లభిస్తుంది అన్నారు. సమాజం నుంచి లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ తమ వంతుగా సేవా కార్యక్రమాలు చేపడితే ఎంతోమందికి లబ్ధి చేకూరుతుందని తెలిపారు. గత 10 ఏళ్లుగా తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాలను ఏర్పాటు చేసి, వేలాది మందికి శుద్ధి చేసిన తాగునీటిని అందిస్తున్నామని మంచుకొండ ప్రకాశం తెలిపారు. రోజుకు 10,000 లీటర్ల నుంచి 20,000 లీటర్ల వరకు నీరు పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. వాటర్ బోర్డు సహకారంతో వేసవి ముగిసే వరకు ఈ శిబిరం కొనసాగుతుందని చెప్పారు. తమ ఫౌండేషన్ ద్వారా నిమ్స్, గాంధీ, నీలోఫర్ ఆసుపత్రుల్లో అవసరమైన వైద్య యంత్రాలను అందించామని తెలిపారు. ప్రభుత్వం అవకాశం కల్పిస్తే ప్రభుత్వ ఆసుపత్రుల వద్ద ఉచిత శుద్ధి చేసిన మంచినీటి కేంద్రాలను ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్లు శ్రవణ్, ఆదినారాయణ, మల్లేష్, సతీష్ తో పాటు మంచుకొండ ఫౌండేషన్ ఉద్యోగులు పాల్గొన్నారు

# సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్

కాప్రా:(మేజర్ న్యూస్) : డివిజన్ నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తానని మీర్పేట్ హెచ్ పీ కాలనీ డివిజన్ కార్పొరేటర్ జేర్రిపోతుల ప్రభుదాస్ అన్నారు. గురువారం హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని ఇంద్రనగర్ కాలనీలో జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను అధికారులతో కలసి కార్పొరేటర్ పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ సిసి రోడ్ నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేసి కాలనీ వాసులకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ కార్పొరేటర్ ,శ్రీనివాస్ రెడ్డి,డీఈ రూప, ఏఈ లింగరావు, వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కాలనీవాసులు దుర్గారెడ్డి, పూస రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# రెండు తెలుగు రాష్ట్రాల్లో వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలి

## భారతీయ వడ్డెర సమాజ సేవా సంఘం నేతల విజ్ఞప్తి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలుగు రాష్ట్రాల్లోని వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలని భారతీయ వడ్డెర సమాజ సేవా సంఘం జాతీయ అధ్యక్షులు వెంకటేష్ మోరియా అన్నారు. ఈ మేరకు గురువారం బషీర్బాగ్, ప్రెస్ క్లబ్లో వడ్డెర ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జాతీయ అధ్యక్షులు మాట్లాడారు. ప్రైవేటీకరణ మూలంగా తమ వృాఎత్తిలోకి యంత్రాలు రావడంతో వడ్డెరలు కూలీలుగా మారారని ఆవేదన చెందారు. తాము ఏడు రాష్ట్రాల్లో ఎస్సీ జాబితాలో ,తమిళనాడులో ఎంబీసీ, తెలుగు రాష్ట్రాలలో బీసీ జాబితాలో ఉన్నామని తెలిపారు. కర్ణాటక రాష్ట్రం వడ్డెరల అభివృాఎద్ధి కోసం భూమి డెవలప్మెంట్ కార్పొరేషన్ ను రూ. 300 కోట్ల బడ్జెట్ ఏర్పాటు చేసిందన్నారు. ఏపీలో సైతం వడ్డెర ఫైనాన్స్ కార్పొరేషన్ పేరిట తమ సంక్షేమం కొరకు పాటుపడుతున్నట్లు చెప్పారు. కానీ తెలంగాణలో మిగిలిన రాష్ట్రాల మాదిరిగా వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి బడ్జెట్ కేటాయించాలని కోరారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్టీ జాబితాలో చేర్చేందుకు అండగా నిలవాలని చెప్పారు. హక్కుల సాధన కోసం పాలకులను నిలదీయాలని పిలువునిచ్చారు. వడ్డే ఓబన్న జయంతిని రెండు తెలుగు రాష్ట్రాల్లో అధికారికంగా జరిపిన ప్రభుత్వాలకు కృాఎతజ్ఞతలు తెలిపారు. ఓబన్న పేరిట కేంద్ర ప్రభుత్వం రానున్న ఆరునెలల్లో పోస్టల్ స్టాంప్ ను విడుదల చేయనున్నట్లు జాతీయ అధ్యక్షులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంపంగి ప్రభాకర్, యువజన అధ్యక్షులు కొమ్ము రాజుల శేఖర్, మహిళా అధ్యక్షురాలు రూప మహేశ్వరి, రాష్ట్ర నాయకులు అంజయ్య ,రామకృాఎష్ణ, శివరాత్రి శ్రీను ,లకుపతి తదితరులు పాల్గొన్నారు

# పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్‌లో అక్రమాలను ఖండిస్తున్నాం

## తెలంగాణ పబ్లిక్ సెక్టార్ ఫెడరేషన్ సెక్రటరీ జనరల్ జీటి.జీవన్

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ లో జరుగుతున్న అక్రమాలను తీవ్రంగా ఖండిస్తున్నామని 89 సంస్థలకు సంస్థలకు సంబందించిన తెలంగాణ పబ్లిక్ సెక్టార్ ఫెడరేషన్ సెక్రటరీ జనరల్ జీటి.జీవన్ అన్నారు. ఈ మేరకు బుధవారం బషీర్ బాగ్ లోని ఫెడరేషన్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ లో ఫైనాన్స్ అడ్వైజర్ గా ఔట్సోర్సింగ్ విభాగంలో పనిచేస్తున్న ఆంధ్రప్రదేశ్ కు చెందిన ఆర్.సీ.కుమార్ ను తక్షణమే విధుల్లోంచి తొలగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మహా ధర్నాకు పిలువునిస్తామని హెచ్చరించారు. అతని స్థానంలో కార్పొరేషన్ కు సంబంధించిన రెగ్యులర్ ఎంప్లాయి కి ప్రమోషన్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆర్.సీ.కుమార్ తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఉద్యోగుల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇందులో భాగంగానే ఇటీవల హెడ్ ఆఫీస్ లో పని చేసే ఒక మహిళ ఉద్యోగిని బదిలీ చేశాడని అన్నారు. అతని బేసిక్ పేమెంట్ కంటే ఎక్కువగా రూ.2.50 లక్షల జీతం తీసుకుంటున్నాడని ఆరోపించారు. రెగ్యులర్ ఎంప్లాయిస్ కు రావలసిన బకాయిలను రాకుండా చేస్తూ



వేధింపులకు గురి చేస్తున్నాడని ఆరోపిించారు. అతనికి సంబంధించిన వారికి మాత్రమే పెద్దపీట వేస్తూ మిగతా వారికి అన్యాయం చేస్తున్నాడని అన్నారు. సుప్రసన్నకు అక్రమ డిపిసి అప్రూవల్ చేయించి ప్రమోషన్లు కల్పించారని ఆరోపించారు. ఈ విషయంపై గవర్నర్ , డిప్యూటీ సీఎం, రాష్ట్ర డీజీపీ , హోం సెక్రటరీ , సీఎస్ లను కలసి వినతి పత్రాలు అందజేయ నున్నట్లు తెలిపారు. ఆంధ్రావాళ్లకు అక్రమంగా ఔట్సోర్సింగ్ కింద అపాయింట్మెంట్ ఇస్తున్నాడని ఆరోపించారు. ఉద్యోగుల డిఏ ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నాడని, అడుగుతే దౌర్జన్యంగా ప్రవర్తిస్తున్నాడని అన్నారు. ప్రభుత్వం ఇతనిపై ప్రభుత్వం వెంటనే క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# రేవంత్ సర్కార్‌కు గుణపాఠం తప్పదు

## డాక్టర్ పబ్బతి శ్రీకృష్ణ మాల మహానాడు జాతీయ అధ్యక్షులు



సైఫాబాద్/ మేజర్ న్యూస్ :రిజర్వేషన్స్ తీసే ప్రయత్నం లో భాగంగా, బీజేపీ ప్రత్యేకంగా ఒక క్రమ పద్దతి ద్వారా సుప్రీం కోర్టు తో 7 మంది తో ఏర్పాటు చేసిన ఎస్సి వర్గీకరణ కమిటీ పంజాబ్ రాష్ట్రము కేంద్ర బిందువు గా ఎంచుకుని వెలువరించిన తీర్పు ను మొట్టమొదట పి వి రావ్ స్థాపించిన మాల మహానాడు వ్యతిరేకం చేసిందని. అందులో తెలంగాణా ప్రభుత్వం తో ఉంటూ వాళ్ళ పదవులకోసం మొత్తం దళిత జాతి ని అమ్ముకున్నారని కూడా మేము ఆనాడే చెప్పాము. మాల ల ఓట్లు చీలి పోకుండా ఉండటానికి ఆత్మీయ సమ్మేళనా లు, బహిరంగ సభలతో మాల లను మాల అసెంబ్లీ లోపల లేదా ఇవతల కూడా పరోక్షంగా చంపడాన్ని మాల మహానాడు వ్యతిరేకస్తున్నాం. నేడు అసెంబ్లీ లో ఎస్సి ల సమస్యలు, అభివృాఎద్ధిని పక్కన పెట్టి ఉన్న అత్యల్ప మైన మనువాద వర్గీకరణ ను ప్రవేశ పెట్టడం నేరం. గతంలో ఆంధ్రప్రదేశ్ కు సుప్రీం కోర్టు కు మధ్య జరిగిన వాదనలు ఆనాటి తీర్పులు పక్కన పెట్టి కేవలం దక్షిణ రాష్ట్రాల్లో దళిత వర్గాలు అధికారం వైపు చూడకుండా ఉండటానికి మాత్రమే రేవంత్ ఈ విభజన రాజకీయం చేస్తున్నారు. ఆయనే స్వయంగా మోడీ తనకు అన్న అని... అంటే దీనర్ధం బీజేపీ కనుసన్నాళ్ళో రిజర్వేషన్స్ ఎత్తువేసే కుట్రలో అగ్రకుల పార్టీ నాయకులు కలిసి పోతుంటే అసెంబ్లీ లో మాల ల కోసం మాట్లాడవలిసిన గొంతులు మూగబోయి రేవంత్ కు భజన చేయడం భావ్యం కాదు. ఇందుకు తగిన మూల్యం రేవంత్ సర్కార్ కు మాలలు చెబుతారని. అలాగే బీజేపీ పాలిత ప్రాంతాల్లో లేని ఎస్సి వర్గీకరణ కేవలం తెలుగు రాష్టాల్లో జరగడం అనేది ముమ్మాటికీ మనువాదమే అవుతుందని పబ్బతి విమర్శించారు. ఇకనైనా రేవంత్ ను కొంతమంది మంది వినతి పత్రాలు ఇచ్చి వాళ్ళకు కూడా ఏదో ఒక పదవి వస్తుంది అనే కోణంలో ఉన్నారు. దయచేసి మీ వ్యక్తిగత స్వార్ధం కోసం జాతిని అమ్మవద్దని విజ్ఞప్తి చేస్తున్న.

# అన్ని రంగాల్లో మహిళలు ఆర్థికంగా ఎదగాలి

## చంద్రారెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : మహిళలు అన్ని రంగాల్లో ఎదుగుతూ ఆర్థికంగా స్థిరపడాలని కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తి అధ్యక్షుడు ఊట్ల చంద్ర రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా గురువారం మహిళా గ్రూప్ సభ్యుల సమక్షంలో శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ శివాలయం ఆవరణలోని కమిటీ హాల్లో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మహిళలను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మహిళలు కేకులు కట్ చేసి మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు . కార్యక్రమంలో ప్రాజెక్టు ఆఫీసర్ ఎల్. ఇంద్రసేనా , సిఓ సుజాత టి.ఎల్.ఎఫ్ అధ్యక్షురాలు మంజుల, పద్మావతి, పాపిరెడ్డి నగర్ ఎస్.ఎల్.ఎఫ్ అధ్యక్షురాలు వి. శోభరాణి , కార్యదర్శి వెంకటలక్ష్మీ కోశాధికారి సౌజన్యపాపిరెడ్డి నగర్ ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి, నాయకులు శ్రీధర్ రెడ్డి ఆర్పీ రాణి , కవిత, ఎల్లకొండ శ్వేత గుప్తతో పాటుగా మహిళా గ్రూప్ లీడర్లు, సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎంపీ ఈటల రాజేందర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వినోద్ కుమార్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్,మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ జన్మదిన వేడు కలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సంద ర్భంగా భారతీయ జనతా పార్టీ బాలాజీ నగర్ డివి జన్ అధ్యక్షులు వినోద్ కుమార్ గౌడ్ ఈటల రాజేందర్ కు పూల బొకే అందజేసి శాలు వాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజేపీ నాయకులు వెంకటరమణ, ప్రేమ్ జగదీష్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి, మౌలాలి,గౌతంనగర్‌లలో

# ఘనంగా ఎంపీ ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలు

మల్కాజిగిరి,మేజర్ న్యూస్: మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలను మల్కాజిగిరి, మౌలాలి డివిజన్ లలో కార్పొరేటర్లు శ్రవణ్, గున్నాల సునీత శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అదే విధంగా గౌతంనగర్, ఈస్ట్ ఆనంద్ బాగ్ , వినాయక్ నగర్ , నేరేడ్ మెట్ డివిజన్ లలో డివిజన్ నాయకులు పలు చౌరస్తాలలో కేక్ కటింగ్ చేసి ఒకరికొక రు తినిపించుకున్నారు. హ్యాపీ బర్త్ డే రాజేందర్ అన్న అంటూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ పార్టీ నాయకులు వృాఎద్ధాశ్రమాలను సందర్శించి

పండ్లు పంపిణీ తదితర సేవా కార్యక్రమాల ను నిర్వహించారు. ఓల్డ్ మల్కాజిగిరి మహంకాళి అమ్మవారి దేవాలయంలో ఈటల పేరున ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. తదుపరి ఓల్డ్ మల్కాజిగిరి లోని పలు వీధుల్లో తిరిగి మిఠాయిలు పంచి పెట్టారు.మల్కాజిగిరి చౌరస్తాలో కేక్ కట్ చేశారు. తదుపరి శామీర్ పేట్ లో ఈటల నివాసం లో ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కో కోశాధికారి జీడి. బాలచందర్ గౌడ్ , ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షులు సోమా శ్రీనివాస్, సునీల్ యాదవ్, , సాయిబాబా, కిరణ్, నందుయాదవ్, వేణుగోపాల్ యాదవ్,మురళీ గౌడ్, ఆవుల వినోద్ యాదవ్, ఉడుత నవీన్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

★మౌలాలిలో...

మౌలాలి డివిజన్ దీన దయాల్ నగర్ లోని వృాఎద్ధాశ్రమంలో జై శ్రీరాం కిరణ్ ఆధ్వర్యంలో ఉపహార కార్యక్రమం జరిగింది. మౌలాలి కార్పొరేటర్ సునీత శేకర్ యాదవ్ చేతులు మీదుగా వృాఎద్ధులకు టిఫిన్ అందచేశారు.

బీజేపీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కో కోశాధికారి జీడి.బాలచందర్ గౌడ్ ఆధ్వర్యంలో కట్టమైసమ్మ గుడిలో ఈటల రాజేందర్ పేరు మీద అర్చన కార్యక్రమం జరిగింది. ఇంకా వినాయక నగర్ లో ఉడత నవీన్ ,శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మౌలాలి కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ దంపతులు హాజరైనారు. ఆ తర్వాత బాలచందర్ గౌడ్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి చౌరస్తాలో కేక్ కటింగ్ కార్యక్రమానికి మౌలాలి కార్పొరేటర్ దంపతులు హాజరైనారు. అక్కడి నుండి ఈటల రాజేందర్ గారి నివాసానికి వెళ్లి ఆయనను కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాలలో మౌలాలి డివిజన్ అధ్యక్షుడు శివగౌడ్, మాజీ అధ్యక్షుడు సాయిబాబా, శ్రీనివాస్ యాదవ్, ఫణీంద్ర శర్మ లింగారావు, ఒగ్గు మురళి,







నటరాజ్, ప్రసాద్ చౌదరి, సాయిబాబు, శాంతారామ్, దేవేందర్ జీ తదితరులు పాల్గొన్నారు.

★గౌతంనగర్‌లో...

మల్కాజిగిరి ఎంపి ఈటల పుట్టినరోజు సందర్భంగా గౌతంనగర్ చౌరస్తాలో బీజేపీ డివిజన్ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమం లో మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వాసంశెట్టి శ్రీనివాస్, లక్ష్మన్, అమర్,వేణు గోపాల్ యాదవ్, బలరాం, వెంకట్ యాదవ్, స్వర్ణలత, బాలు, నందుయాదవ్, మురళి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా కనుమూరి అఖిలేష్

## నియామక పత్రం అందేసిన రాష్ట్ర అధ్యక్షురాలు చైతన్య కనగాల



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః నేషనల్ హ్యూమన్ రైట్స్ కమీషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా వనస్థలిపురం నకు చెందిన కనుమూరి అఖిలేష్ నియమి తుల య్యారు. ఈ మేరకు జాతీయ మానవ హక్కుల కమీషన్ నేషనల్ చైర్మన్ డా. జి. శ్రీనివాస్‌రావు ఉత్తర్వులు జారీ చేయగా, రాష్ట్ర అధ్యక్షురాలు చైతన్య కనగాల అఖిలేష్‌కు నియామక పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు అఖిలేష్ మాట్లాడుతూ సమాజంలో మానవ హక్కులను కాపాడే విధంగా ముందుకు సాగుతానన్నారు. మావన హక్కుల పరరిక్షణ కోసం రాజ్యాంగం ద్వారా అందించబడిన రక్షణలను, హక్కులను అనుభవించకుండా నిరోదించే చర్యలతో సహా అంశాలను సమీక్షించి తగిన పరిష్కారం కోసం చట్టాన్ని సమర్ధవంతంగా అమలు చేయడానికి తగు చర్యలను కమీషన్‌కు సిఫార్సు చేస్తానన్నారు. ముఖ్యంగా రంగారెడ్డి జిల్లాలోని మారు మూల పల్లెల్లో మానవులకు అందాల్సిన సౌకర్యాలు అందడం లేదని, వారికి దక్కాల్సిన హక్కులు దక్కే విధంగా కృషి చేస్తానన్నారు. మానవ హక్కుల ఉల్లంఘునను పరిశోధించి బాధితులకు న్యాయం జరిగే విధంగా వన వంతు కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరంచిన జాతీయ చైర్మన్ డా. జి. శ్రీనివాస్‌రావు, రాష్ట్ర అధ్యక్షురాలు చైతన్య కనగాలకు ఈ సందర్భంగా కనుమూరి అఖిలేష్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లు ఆమోదం చరిత్రాత్మకం : ఎమ్మార్పీఎస్ నాయకులు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సోనియాగాంధీ నేతృాఎత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించినట్టుగా.. నేడు ఎస్సీ వర్గీకరణను ప్రకటించడం చరిత్రాత్మకమని ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లు ఆమోదించిన సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మున్సిపల్ సర్కిల్ అంబేద్కర్ ప్రాంగణం ముందు బాణాసంచా పేల్చి మిఠాయిలు తిని సంబరాలు జరుపుకున్నారు. అలాగే అమరవీరులకు పూలమాలలు వేసి వారి ప్రాణ త్యాగాలు వృాఎధా కాలేవని కొనియాడారు. సుదీర్ఘమైన 30 సంవత్సరాల ఉద్యమ ప్రస్థానంలో మందకృాఎష్ణ మాదిగ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు తన జీవితాన్ని ధారపోశారని అన్నారు. ఈ ఉద్యమంలో ఎందరో అమరులయ్యారని వారికి ఈ రిజర్వేషన్లు అంకితమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా అధికార ప్రతినిధి సిలువేరు శ్రీనివాస్ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు రాస మల్ల యాదగిరి మాదిగ, జిల్లా యువసేన ప్రధాన కార్యదర్శి ఇసురం రమేష్ మాదిగ, జిల్లా మాదిగ మహిళా సమాఖ్య నడిమి దొడ్డి సలోమి, సీనియర్ నాయకులు మట్టా నర్సింలు, కె కురుమయ్య, ముంగియ విజయ్ కుమార్, బి కురుమయ్య, అరుణ వాణి తదితరులు పాల్గొన్నారు.

## వివిఎన్‌ఆర్ విజేఐఈటీలో ముగిసిన సాంస్కృతికోత్సవం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రగతినగర్లోని వివిఎన్‌ఆర్ విజ్ఞానజ్యోతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రాంగణంలో సిన్టిలేషన్జ్ ’25 గురువారం విజయవంతంగా ముగిసింది. రెండు రోజుల పాటు ఆటపాటలతో, సంప్రదాయ వస్త్రధారణతో, వివిధ కళారీతుల ప్రదర్శనలతో సందడిగా సాగిన సిన్టిలేషన్జ్ ’25లో భాగంగా ప్రముఖ చలనచిత్ర నేపథ్యగాయకుడు కార్తీక్ తన గాత్రంతో వేల మంది శ్రోతలను ఉర్రూలతలూగించారు. కళాశాలకి విద్యార్థి అయిన గాయకుడు సాయి వల్లభని కూడా తనతో గొంతు కలపమని ఆహ్వానించటమే కాక శ్రోతలందరితోనూ ఎన్నో హిట్ పాటలకి బృాఎందగానం కూడా చేయించి సమ్మోహనపరిచారు. సిన్టిలేషన్ ’25 లో భాగంగా మ్యాడ్ స్క్వేర్ చిత్రబృాఎందం విద్యార్థుల సందడి నడుమ తమ చిత్రానికి ప్రచారం కల్పించారు. కళాశాల విద్యార్థి కూటములు క్రెసెండో తమ సంగీతకార్యక్రమంతోనూ, విజె థియెట్రో తమ లఘుచిత్రాల ప్రదర్శనతోనూ, డ్రమాట్రిక్స్ సామాజికస్పృాఎహ నేపథ్యంలో లఘునాటికతోనూ ప్రేక్షకులను అలరించారు.

# మహిళా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ సామల హేమ



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి డివిజన్ బిఆర్ఎస్ మహిళ నాయకురాలుల ఆధ్వర్యంలో నామాలగుండులోని బీఆర్ఎస్ గార్డెన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా కార్పొరేటర్ సామల హేమ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలన పిలుపునిచ్చారు. నేటి కాలంలో స్త్రీలు సాధించిన విజయాలు నిజంగా ఆకాశాన్నంటుతున్నాయని ఆమె అన్నారు. అనంతరం వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలకు కార్పొరేటర్‌లు సన్మానించారు. ఈ కార్యక్రమంలో చిలకలగూడా ట్రైనీ ఎస్సై కవిత, ఏఎస్ఐ సబిత, వాటర్ వర్క్స్ మేనేజర్ నవ్య, కుట్టి వెల్లోడి మెడికల్ ఆఫీసర్ ప్రత్యూష, ప్రముఖ గాయకురాలు కౌసల్య, బౌద్ధనగర్ కార్పొరేటర్ రాసురి సునిత, బీఆర్ఎస్ మహిళ నాయకురాళ్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అప్పర్ ప్రైమరీ గ్రాడ్యుయేషన్ డే




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : డ్రీమ్స్ స్కూల్ (అంబర్‌పేట)లో ఘనంగా యూకేజీ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు జరిగాయి. స్కూల్ ప్రిన్సిపల్ వేణుగోపాల్ విద్యార్థులకు సర్టిఫికేట్లను అందించారు. కరస్పాం డెంట్ సంతోషిలక్ష్మి.ఈ సందర్భంగా ప్రీప్రైమరీ విద్యార్థుల ఆటాపాట అలరించాయి.మాస్టర్ ఎం.శ్రేయస్ ఈ వేడుకలో గ్రాడ్యుయేషన్ సర్టిఫికేట్ అందుకున్నాడు.35మంది బాలలు ఈ సర్టిఫికేట్స్ అందుకున్నారు. శ్రేయస్ పేరెంట్స్ పరుశురాం,మణెమ్మలు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేసారు. పాఠశాలలో క్రమశిక్షణ చ క్కటి బోధన జరుగుతుందని వారు పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు.

# రోడ్డు భద్రతపై ప్రజల్లో మార్పు తీసుకురావడం కోసం దృఢ నిశ్చయంతో ఉన్నాం

### అరేటే హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ విజయేందర్ రెడ్డి

### అరేటే హాస్పిటల్స్ ఆధ్వర్యంలో వరల్డ్ హెడ్ ఇంజ్యూరీ డే..

### అవగాహన దినోత్సవం సందర్భంగా హెల్మెట్ల పంపణీ కార్యక్రమం




హైదరాబాద్, మేజర్ న్యూస్: రోడ్డు భద్రతపై ప్రజల్లో మార్పు తీసుకురావాలనే దృాఎఢ నిశ్చయంతో ఉన్నామని అరేటే హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు. ప్రజాసేవలో ముందుంటాం. తలసేమి కోసం ముందుచూవు' కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. హెల్మెట్ ధరించకపోవడం వల్లే అనేక తల గాయాలు సంభవిస్తున్నాయి. భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని అవగాహన కార్యక్రమాల ద్వారా మేము భద్రతా సంస్కృాఎతిని ప్రోత్సహిస్తాము అన్నారు. తీవ్ర తల గాయాలు ప్రమాదాలను తగ్గించేందుకు, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు అరేటే హాస్పిటల్స్ వరల్డ్ హెడ్ ఇంజ్యూరీ డే అవగాహన దినోత్సవం సందర్భంగా గురువారం హైదరాబాద్ గచ్చిబౌలి లో నిర్వహించింది. అలాగే ఈ కార్యక్రమానికి సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ డాక్టర్ గజరావు భూపాల్ ప్రత్యేక అతిథిగా పాల్గొని, ట్రాఫిక్ పోలీసులు రోడ్డు భద్రతను ఎలా నిర్ధారించగలరో వివరించారు. రోడ్డు ప్రమాదాలు నివారించడానికి హెల్మెట్ ధరించడం చట్టపరమైన నిబంధన మాత్రమే కాకుండా, ప్రాణాలను కాపాడే మంచి అలవాటుగా మార్చుకోవాలని ఆయన సూచించారు. అరేటే హాస్పిటల్స్ న్యూరోసర్జరీ విభాగాధిపతి డాక్టర్ రామకృాఎష్ణ చౌధరి వై, మాట్లాడుతూ..రోడ్డు ప్రమాదాలు తీవ్రమైన తల గాయాలకు ప్రధాన కారణంగా మారాయన్నారు. హెల్మెట్ ధరించడం ద్వారా చాలా ప్రమాదాలను నివారించవచ్చు. ద్విచక్ర వాహనదారులు ,పిల్లియన్ రైడర్లు (ప్రయాణికులు) తమ భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. తలసేమి కోసం ముందుచూవుతో.. హెల్మెట్ ధరిస్తే ప్రాణాలు దక్కుతాయనే సమాజహితం కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. రోడ్డు ప్రమాదాల కారణంగా జరిగే తల గాయాలను నివారించడానికి హెల్మెట్ ధరించడం అత్యంత ప్రభావవంతమైన ముందు జాగ్రత్త చర్యగా ఈ కార్యక్రమం దృాఎష్టిని ఆకర్షించింది. ఈ ప్రచారంలో హాస్పిటల్స్ తమ సిబ్బందికి హెల్మెట్లు పంపిణీ చేసింది. రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమం ద్విచక్ర వాహనదారులపై దృాఎష్టి పెడుతుంది. సీనియర్ న్యూరోసర్జన్ డాక్టర్ రవీశ్ సుంకర మాట్లాడుతూ,రోడ్డు ప్రమాదాల కారణంగా జరిగే తల గాయాలు జీవితాన్ని మారుస్తాయి. ముఖ్యంగా,స్కూటీ వాహకులు, పిల్లియన్ రైడర్లు, మహిళలు, పిల్లలు,డెలివరీ ఎగ్జిక్యూటివ్స్ లాంటి వారు ఎక్కువ ప్రమాదానికి గురవుతున్నారు. అందుకే, ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు.మెడికల్ డైరెక్టర్ ,క్రిటికల్ కేర్ హెడ్ డాక్టర్ పవన్ కుమార్, మా ఆసుపత్రి అత్యాధునిక సౌకర్యాలతో తల గాయాల చికిత్స చేయగలుగుతున్నా,అసలు గాయాలు జరగకుండా ఉండటమే మా ప్రాధాన్య లక్ష్యం. హెల్మెట్ ధరించడం అత్యంత అవసరం. ప్రజలంతా మంచి నాణ్యత గల హెల్మెట్ ధరించడం అలవాటు చేసుకోవాలన్నారు.

## 24,27 తేదీల్లో రవాణా రంగ కార్మికుల నిరసనలు





హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : రవాణా రంగ కార్మికుల సమస్యలను పరిష్కరించి, వారికి న్యాయం చేయాలని తెలంగాణ ఆల్ ప్రైవేటు ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్, ఐ ఎన్ టి యు సి (ఆటో, క్యాబ్, లారీ ,గూడ్స్ ,స్కూల్ వ్యాన్స్, బస్సులు) రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ నరసింహ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం నారాయణగూడ ఐఎన్టీయూసీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఇతర నేతలతో కలిసి ఆయన మాట్లాడారు. గత కొన్ని నెలలుగా రవాణా శాఖామంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, సంబంధిత అధికారులకు సమస్యల పరిష్కారం కోసం అనేక మార్లు వినతి పత్రాలు అందజేశామని అన్నారు. కానీ నేటికీ తమ సమస్యలు పరిష్కారం కాలేదని ఆవేదన చెందారు. దీనిని నిరసిస్తూ ఈనెల 24న మంత్రి దిష్టిబొమ్మ దగ్ధం, 27న రవాణా శాఖ కార్యాలయం ముట్టడి నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ నిరసనల్లో రవాణా రంగ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి గోదా మల్లేష్ గౌడ్, క్యాబ్ డ్రైవర్స్ అధ్యక్షులు బిజ్జుల రామకృాఎష్ణారెడ్డి ,ప్రధాన కార్యదర్శి కందుల ఉపేందర్, లారీ యూనియన్ అధ్యక్షులు రాజేందర్ రెడ్డి, ఆటో యూనియన్ గ్రేటర్ అధ్యక్షులు దయానంద్ తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో వైద్య ఆరోగ్య కుటుంబ శాఖకు రూ.12,393కోట్లు కేటాయించడంపట్ల హర్షం- ఐ.ఎం.ఏ.రాష్ట్ర నేతలు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025-26 సంవత్సరం బడ్జెట్‌లో ఆరోగ్య,వైద్య అండ్ కుటుంబ సంక్షేమ శాఖకు రూ.12,393కోట్లు కేటాయించడం ఎంతో అభినందనీయమని,ఆరోగ్య బడ్జెట్ పెరిగినా,ప్రజారోగ్య భద్రతకు తగిన ప్రాధాన్యత లభించినట్లేనని ఐ.ఎం.ఏ. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా. దువ్వూరు ద్వారాకనాథరెడ్డి,గౌరవ కార్యదర్శి డా. వి. ఆశోక్, ఫైనాన్స్ కార్యదర్శి డా. టి. దయాళ్‌సింగ్‌లు పేర్కొన్నారు. గురువారం జారీ చేసిన ఓ ప్రకటనలో వారు నూతన బడ్జెట్‌పట్ల అనుకూలంగా స్పందించి తమ అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర మొత్తం బడ్జెట్‌లో 4శాతం మాత్రమే అని,ఇది జాతీయ ఆరోగ్య విధానం ప్రకారం కనీసం 8శాతం ఉండాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ఐ.ఎం.ఏ.రాష్ట్ర ప్రభుత్వానికి పలు కీలక సూచనలు చేస్తుందని, కేవలం బడ్జెట్ కేటాయింపులతోనే ఆరోగ్య వ్యవస్థ బలోపేతం కావడంలేదని,ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలంటే సరైన అమలు విధానాలు అవసరం అన్నారు.

తెలంగాణ హెల్త్ కమీషన్ ఏర్పాటు-ఆరోగ్య పరిపాలనకు సమర్థమైన యంత్రాంగం అవసరమన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సిబ్బంది కొరత,తక్షణ నియామకాలు చేపట్టాలని, ఖాళీగానున్న డాక్టర్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. నకిలీ డాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని,ఈ క్వాక్స్ సరైన అర్హతలు లేకుండా ప్రజలకు అనవసర యాంటీబయోటిక్స్ ఇస్తున్నారని,ఫలితంగా చిన్న ఆరోగ్య సమస్యలు మరింత తీవ్రతరం అవుతున్నాయన్నారు.రూరల్ ఆసుపత్రుల్లో పరీక్ష కేంద్రాలు,వైద్య నిపుణులు, అత్యవసర చికిత్సలు అందుబాటులోకి రావాల్సిన అవసరం ఎంతో ఉందని వారు అభిప్రాయపడ్డారు.

## ఓబీసీ సెల్ తరుపున మంత్రికి కృతజ్ఞతలు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఎన్నికల హామీ మేరకు బీసీల 42 శాతం రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి చట్ట రూపకల్పనలో ప్రధాన పాత్ర పోషించిన బిసి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు ఓబీసీ సెల్ నేతలు కలిసి కృాఎతజ్ఞతలు తెలిపారు. బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో టిపిసిసి ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గొంటి విక్రమ్ యాదవ్, ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, రాష్ట్ర కోఆర్డినేటర్ దేశబోయిన రవికుమార్ లు మంత్రిని శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా మూర్తి శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. బీసీల చిరకాల ఆకాంక్షను నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల పక్షపాతిగా నిరూపించుకున్నదని అన్నారు. గొంటీ విక్రమ్ యాదవ్ మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో బీసీలంతా కాంగ్రెస్ పార్టీ వెంటే నడుస్తారని స్పష్టం చేశారు. బిల్లు చట్ట రూపంలో పొన్నం ప్రభాకర్ గౌడ్ పాత్ర అనిర్వచనీయమని కొనియాడారు.

## నాబార్డ్‌ద్వారా పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ కరదీపికను ఆవిష్కరించిన జిల్లా అదనపు కలెక్టర్ ముకుందరెడ్డి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నాబార్డ్ ప్రతి జిల్లాకు ప్రతి ఏటా పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్‌ని సిద్ధం చేస్తుందని, ప్రాధాన్యతా విభాగంలో జిల్లాలో అందుబాటులో ఉన్న భౌతిక,ఆర్థిక సామర్థ్యాన్ని అంచనా వేస్తుందని, దీని ఆధారం చేసుకునిజిల్లాలోని లీడ్ బ్యాంక్ జిల్లాలోని వివిధ బ్యాంకులద్వారా అమలు చేయడానికి వార్షిక జిల్లా క్రెడిట్ ప్లాన్‌ను సిద్ధం చేస్తుందని హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ డా. ముకుందరెడ్డి తెలిపారు. హైదరాబాద్ జిల్లాకు సంబంధించిన 2025-26 సంవత్సరం పి.ఎల్.పి,ని బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా అదనపు కలెక్టర్ ముకుందరెడ్డి చేతులమీదుగా లాంఛనంగా ప్రారంభించారు. సూక్ష్మ,చిన్న,మధ్య తరహా సంస్థలకోసం రూ.1,15,649.26కోట్లు,ఏగుమతి క్రెడిట్‌కోసం రూ.537.60కోట్లు,విద్యా రుణాలకోసం రూ.849.25 కోట్లు,గృహ రుణాలకోసం రూ.3,083.15 కోట్లు ,ఇతర ప్రాధాన్యతా రంగాలకోసం రూ.1,678.84కోట్లు సహా జిల్లా మొత్తం ప్రాధాన్యతా రంగానికి రూ.1,21,798.10కోట్లుగా నాబార్డ్ ఆర్థిక అంచనా వేసిందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్.బి.ఐ. ఎల్.డి.ఓ. పల్లవి, నాబార్డ్ డి.డి.ఎం. పి. హర్ష రఘురామ్,నాబార్డ్ సుబ్రమణ్యం,లైన్ విభాగాలు తదితరులు పాల్గొన్నారు.

# మోకాలికి శస్త్రచికిత్స.. ఆపై రెజ్లింగ్‌లో పతకం!



● సరైన చికిత్స, రీహాబిలిటేషన్‌తోనే ఇది సాధ్యం ● కిమ్స్ ఆర్థోపెడిక్ వైద్యుడు డాక్టర్ శ్రీనివాస్ కాషా వెల్లడి

హైదరాబాద్,మేజర్ న్యూస్: ఇటీవల ఓ యువకుడు స్వీట్ ప్యాకెట్ పట్టుకుని కిమ్స్ ఆస్పత్రికి వెళ్లాడు. అక్కడున్న వైద్యులకు, ఫిజియోథెరపిస్టులకు ఆనందంగా స్వీట్లు పంచుతున్నాడు. ఏంటా అని చూస్తే.. అతడు రెజ్లింగ్లో జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని పతకం సాధించాడు. ఇదేముంది, మామూలే కదా అనుకోవచ్చు. కానీ, అతడికి మూడేళ్ల క్రితం ఇదే ఆస్పత్రిలో మోకాలికి శస్త్రచికిత్స జరిగింది. తిరిగి చూస్తే ఇప్పుడు మళ్లీ రెజ్లింగ్లో పాల్గొనడమే కాక..జాతీయ స్థాయి పతకం కూడా సాధించాడు!! ఈ విజయానికి కారణం, తాను మళ్లీ ఇంతలా కోలుకునేందుకు కారణం.. ఇక్కడ జరిగిన రీహాబిలిలేషన కార్యక్రమమేనని చరణ్ చెప్పుకొచ్చాడు. ఇందుకు సంబంధించిన వివరాలను కిమ్స్ ఆస్పత్రికి చెందిన సీనియర్ కన్సల్టెంట్ ట్రామా,జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ డాక్టర్ శ్రీనివాస్ కాషా తెలిపారు. పాతికేళ్ల వయసున్న చరణ్.. అప్పట్లో విద్యార్థిగా ఉంటూనే రెజ్లింగ్లో ఉత్సాహంగా పాల్గొనేవాడు. అయితే, అందులో భాగంగా ఒకసారి అతడికి కాలికి గాయమైంది. విలవిల్లాడిపోతూ, దాదాపు నడక కూడా కష్టం అవుతున్న పరిస్థితిలో కిమ్స్ ఆస్పత్రికి వచ్చాడు. అతడికి లిగమెంట్స్ టేర్ అవ్వడంతో పాటు ఇతర సమస్యలు కూడా ఉన్నాయి. వాటన్నటింటికీ విజయవంతంగా శస్త్రచికిత్స చేయడంతో పాటు.. ఆ తర్వాత కొంతకాలం పాటు తప్పనిసరిగా ఫిజియోథెరపీ చేయించాలని సూచించాం. క్రమం తప్పకుండా ఆస్పత్రికి చెందిన ఫిజియోథెరపీ బృాఎందం ఎప్పటికప్పుడు అతడికి తగిన సూచనలు ఇస్తూ వచ్చింది. ఆస్పత్రిలోని స్పోర్ట్స్ సర్జన్ డాక్టర్ రోహిత్, ఎనస్థీషియన్ డాక్టర్ భారతి, ఇంకా డాక్టర్ స్మిత్, ఫిజియోథెరపిస్టులు అహ్మద్, అభిషేక్, రమేష్ తదితరులు చరణ్కు అవసరమైన సూచలన్నీ ఎప్పటికప్పుడు ఇస్తూ అతడు పూర్తిగా కోలుకునేందుకు సాయపడ్డారు. వారి సాయంతో లేచి నడవడమే కాక..పూర్తిస్థాయిలో శక్తి సామర్థ్యాలు కూడగట్టుకుని మళ్లీ రెజ్లింగ్ మైదానం లోకి చరణ్ దూకాడు. అంతేకాదు, ఈ మధ్యలో తెలంగాణ ఎక్సైజ్ కానిస్టేబుల్గా ఉద్యోగం కూడా సాధించాడు. దానికి కూడా శారీరక సామర్థ్య పరీక్షలుంటాయి. వాటన్నింటిలోనూ అతడు ఉత్తీర్ణుడయ్యాడు. తాజాగా జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని, పతకం కూడా సాధించి ఆ విజయాన్ని మాతో పంచుకోవడానికి వచ్చినప్పుడు మా బృాఎందంతా కూడా ఎంతగానో సంతోషించింది. క్రీడల్లో అయిన గాయాలకు సరైన సమయంలో సరైన చికిత్స చేయడం, ఆ తర్వాత కూడా ఫిజియోథెరపీని సక్రమంగా చేస్తే.. క్రీడాకారులు బ్రహ్మాండంగా తమ క్రీడల్లో రాణించగలరనడానికి ఇదే సరైన ఉదాహరణ అని డాక్టర్ శ్రీనివాస్ కాషా తెలిపారు.

## ఎంపీ ఈటల రాజేందర్ పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న ప్రేమ కుమార్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ జన్మదిన వేడుకలు షామీర్ పెట్ తన నివాసంలో ఘనంగా జరిగాయి. కూకట్పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ రాజేందర్ ని కలిసి పుష్పగుచ్చం ఇచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి జనసేన పార్టీ నాయకులు ఎన్.నాగేంద్ర, కొల్లా. శంకర్, వేముల. మహేష్, కలిగినీడి. ప్రసాద్, అడబాల.షణ్ముఖ , సురేంద్రనాథ్, సిద్ధినేని శివ, బి.ఎన్.మల్లికార్జున, పులగం.సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్లకు మెడ్ ఫ్లాష్ యాప్ వినియోగంపై అవగాహన




హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):జలమండలిలో హెల్త్ కార్డు కలిగిన ఉద్యోగులు, పెన్షనర్లకు సులభతరమైన ఆరోగ్య సేవలు అందించడానికి రూపొందించిన మెడ్ ఫ్లాష్ అప్లికేషన్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇప్పటికే ఉద్యోగులకు దీనిపై అవగాహన కల్పించగా తాజాగా పెన్షనర్లకు సైతం అప్లికేషన్ వినియోగం గురించి తెలియజేశారు.

ఈడీ మయాంక్ మిట్టల్ మాట్లాడుతూ.. బోర్డు ఉద్యోగుల ఆరోగ్య సేవల కోసం ఈ యాప్ తీసుకొచ్చామన్నారు. వైద్య సేవల కోసం ఆసుపత్రుల చుట్టూ తిరగకుండా యాప్ ద్వారా సేవలు పొందే అవకాశం కల్పించామని చెప్పారు. ఎమర్జెన్సీ సమయంలో యాప్ ను ఉపయోగించి అంబులెన్స్ సేవలు సైతం పొందవచ్చన్నారు. ఈ యాప్ రూపొందించిన వారిని ఈడీ ప్రశంసించారు. దాదావు వంద మందికిపైగా పెన్షనర్లు పాల్గొన్నారు. వారందరి ఫోన్లలో యాప్ ఇన్ స్టాల్ చేసి ఎలా వినియోగించాలో తెలిపారు. ఈ యాప్ ను ఎండీ అశోక్ రెడ్డి ఈ నెల 10వ తేదీన లాంఛనంగా ప్రారంభించారు.

హెల్త్ కార్డులు ఉన్న ఉద్యోగులకు ఇలాంటి క్యాష్ లెస్ సర్వీస్ అందించడం దేశంలోనే మొదటి సారి కావడం విశేషం. జలమండలిలో ఉద్యోగులు, పెన్షనర్లు, ఫ్యామిలీ పెన్షనర్స్ దాదావు 6685 మందికి హెల్త్ కార్డులు ఉన్నారు. వీరితో పాటు వీరి మీద ఆధారపడిన వారందరు.. దీని ద్వారా సంవత్సరానికి రూ. 3 లక్షల వరకు ఉచిత సేవలను పొందవచ్చు.

ఈ కార్యక్రమంలో పీ అండ్ ఏ సీజీఎం మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, ప్రావిడెన్స్ ఇండియా ఇన్సూరెన్స్ బ్రోకింగ్ కంపెనీ అసోసియేట్ వైస్ ప్రెసిడెండ్ జ్యోతి బాల, పెన్షనర్లు పాల్గొన్నారు.

### సోనియా.. రాహుల్.. రేవంత్ రెడ్డి చిత్రపటాలకు...

# కాంగ్రెస్ నేతల పాలాభిషేకం



చార్మినార్; మేజర్ న్యూస్:రాష్ట్ర అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కులగణన. ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టిన శుభ సందర్భంగా చార్మినార్ నియోజకవర్గ ఇన్ ఛార్జ్ ముజీబుల్లా షరీఫ్.యాకూత్ పుర నియోజకవర్గ ఇన్ ఛార్జ్. కె. రవిరాజ్. ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలతో కలిసి గౌలిపుర చౌరస్తా వద్ద సోనియా గాంధీ. రాహుల్ గాంధీ. రేవంత్ రెడ్డి .పొన్నం ప్రభాకర్ .మహేష్ కుమార్ గౌడ్ లతో ఉన్న చిత్రపటానికి పాలాభిషేకం చేసిన అనంతరం టపాసుల ను కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ అభివృాఎద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా బీసీ కుల గణన. ఎస్సీ వర్గీకరణ ప్రవేశపెట్టడం గర్వంగా ఉందన్నారు. రెండు బిల్లులను ఆమోదించినందుకు సోనియా గాంధీ. రాహుల్ గాంధీ .రేవంత్ రెడ్డి. పొన్నం ప్రభాకర్. మహేష్ కుమార్ గౌడ్ లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లం భాస్కర్. కృాఎష్ణ కుమార్. రాజు యాదవ్. మామిడాల శ్రీనివాస్. అల్లం రాకేష్. డల్లు శివ.చందు. శశి యాదవ్. ఫెరోజ్. సురేష్ గౌడ్, ఫిరోజ్, అబ్దుల్ జానీ, కృాఎష్ణ, మల్లికార్జున్, పవన్ యాదవ్, లడ్డు పటేల్, కార్తీక్, దినేష్, చిన్నతదితరులు పాల్గొన్నారు.

## మాజీ మేయర్ మేకల కావ్య ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో ఘనంగా మహేందర్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు






జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః బీఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి చామకూర మహేందర్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఘణంగా నిర్వహించారు. జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ మాజీ మేయర్ మేకల కావ్య ఆధ్వర్యంలో బాలాజీనగర్‌లోని ఆదర్శ వృద్ధాశ్రమంలో వృద్ధులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం అన్నదానం చేశారు. మహేందర్‌రెడ్డి మంచి మనసున్న ప్రజానాయకుడని, పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ ఆలూరి రాజశేఖర్, జవహర్‌నగర్ ప్రధాన కార్యదర్శి రెడ్డిశెట్టి మహేష్, మాజీ వార్డు సభ్యులు బండకింది ప్రసాద్‌గౌడ్, నాయకులు జిట్టా శ్రీనివాస్‌రెడ్డి, బాలస్వామి, వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మల్లారెడ్డి విశ్వవిద్యాపీఠ్ ఏకత్వ 2025 వార్షికోత్సవ వేడుకలు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : 129 సూరారం డివిజన్ సూరారంలోని మల్లారెడ్డి విశ్వవిద్యాపీట్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం ఏకత్వ 2025 వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, మల్లారెడ్డి కళాశాలల అధినేత, ఎమ్మెల్యే మల్లారెడ్డి, అర్జున్ రెడ్డి ఫేమ్, సినీ హీరో విజయ్ దేవరకొండ హాజరయ్యారు. ఈ సంధర్భంగా నిర్వహించిన సాంస్కృాఎతిక కార్యక్రమాలు ఆహూతులను ఎంతగానో అలరించాయి. అనంతరం అతిథులు మాట్లాడుతూ పట్టుదల, స్వయంకృాఎషితో ఎదిగిన మల్లారెడ్డి, నేటి యువతరానికి ఎంతో ఆదర్శమని అన్నారు. విద్యార్థులు విద్యతోపాటు ఇతర రంగాలలో రాణించేలా వారిని ప్రోత్సహిస్తున్న మల్లారెడ్డి విశ్వ విద్యాపీట్ సంస్థకు అభినందనలు తెలియజేస్తున్నానని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి కన్న తల్లిదండ్రులకు, వుట్టిన ప్రాంతానికి మంచి పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి హెల్త్ సిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ప్రీతి రెడ్డి, సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో ఆపరేటివ్ ఛైర్మన్ మన్నె రాజు, సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# యం.పి ఈటలకు కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి శుభాకాంక్షలు



వనస్థలిపురం, మేజర్ న్యూస్ః మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ కు బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పో రేటర్ మొద్దు లచ్చిరెడ్డి శుభా కాంక్షలు తెలిపారు. మాల్కాజ్‌గిరి లోని యంపి నివాసంలో జరిగిన పుట్టిన రోజు వేడుకల్లో బిజెపి నాయకులు, కాలనీల వాసులతో కలిసి కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి యంపికి పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో సత్కరించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో బిఎన్‌రెడ్డినగర్ కాలనీ అధ్యక్షులు పురుషోత్తంరెడ్డి, దేవీ పోచమ్మ ఆలయ ఛైర్మన్ ప్రదీప్‌రెడ్డి, హరిహరపురం కాలనీ గౌరవ అధ్యక్షులు శంకరయ్యగౌడ్, ఎస్‌కెడినగర్ లక్ష్మినర్సింహ్మాస్వామి ఆలయ వైస్ ఛైర్మన్ శ్రీధర్‌రావు, బిజెపి డివిజన్ అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు కాంతారావు, ప్రభాకర్, శంకర్, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినులకు కళ్లద్దాల పంపిణీ



హయత్ నగర్, మేజర్ న్యూస్ః మన్సూరాబాద్ డివిజన్ వివేకానంద నగర్ కాలనీలో రాష్ట్రీయ బాల్ స్వస్తీయ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ హాస్టల్ విద్యార్థినులకు గురువారం కళ్లద్దాలు పంపిణీ చేశారు. డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి రూ.4 లక్షలు విలువ చేసే అద్దాలను జీహెచ్ ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి హాజరై అద్దాలను అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ హాస్టల్లో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా క్రమశిక్షణకు మారుపేరుగా మంచి నాణ్యతమైన విద్యను అందిస్తున్నారని ఉపాధ్యాయులను అభినందించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో విద్యార్థులకు కంటి సమస్యను నివారించేందుకు వైద్య పరీక్షలు నిర్వహించి, కళ్లద్దాలను ఇవ్వడం సంతోషకరమని కొనియాడారు. పరిసర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు హాస్టల్ ప్రహరీని ఆనుకొని ఉన్న ప్రభుత్వ స్థలంలో విద్యార్థులకు ఆహ్లాదకరంగా క్రీడలు ఆడుకోవడానికి రాజకీయ వివాదం చేయకుండా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో హాస్టల్ ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మి, డాక్టర్లు అనిల్ కుమార్, వీణ, ఏఎన్ఎం శ్రీలత, బిజెపి నాయకులు హరీశ్ రెడ్డి, సౌరాల నవీన్, భీమనపల్లి సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# వేర్వేరు చోట్ల ఇద్దరు యువకుల అదృశ్యం





హయత్ నగర్, మేజర్ న్యూస్ః వేర్వేరు చోట్ల ఇద్దరు యువకులు అదృశ్యమైన ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్ద అంబర్‌పేట హను మాన్ నగర్ కాలనీకి చెందిన షేక్ బాబా(24) కార్ డ్రైవింగ్ చేస్తున్నాడు. ఈ నెల 17వ తేదీన ఉదయం అతడి తమ్ముడికి ఫోన్ చేసి ఇంటి బయట బోర్ వేస్తున్నారు, పైన ఆరేసిన బట్టలు తీయమని చెప్పాడు. మధ్యాహ్నం తిరిగి ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ వస్తుంది. సాయంత్రానికి కూడా షేక్ బాబా తిరిగి రాకపోవడంతో చుట్టుపక్కల ప్రాంతాల్లో, స్నేహితులు, బంధువుల దగ్గర వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో కుటుంబ సభ్యులు పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. మరో ఘటనలతో ఏపీ స్టేట్ కాకినాడ జిల్లా జగన్నాథపురం ముల్లివారి వీధికి చెందిన బిశెట్టి సుజయ్(23) ఈ నెల 17న జాబ్ ఇంటర్వ్యూ కోసం హైదరాబాద్ కి తన తండ్రితో కలిసి వచ్చాడు. రాత్రి విశ్రాంతి కోసం అన్నపూర్ణ లారీ సర్వీస్ ఆఫీస్, లక్ష్మారెడ్డి పాలెం, హయత్ నగర్ లో ఉంఉన్నారు. తండ్రి రుద్రేశ్వరరావు తర్వాత రోజు తెల్లవారు జామున 03.30 కు లేచి చూడగా సుజయ్ కనిపించలేదు. చుట్టుపక్కల ప్రాంతాల్లో, తన సొంతూరు దగ్గర, బంధువుల దగ్గర వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేగా, ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# జలమండలిలో ముగ్గురికి కారుణ్య నియామకం



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):జలమండలిలో ముగ్గురికి కారుణ్య నియామకం కింద ఉద్యోగాలు లభించాయి. బోర్డులో విధులు నిర్వర్తిస్తూ ఉండగా మరణించిన ముగ్గురి ఉద్యోగుల వారసులకు.. వారి వారి విద్యార్హతలు బట్టి, కారుణ్య నియామకం కింద ఉపాధి కల్పించారు. ఇందుకు సంబంధించిన నియామక పత్రాల్ని ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో ఈడీ మయాంక్ మిట్టల్ వారికి గురువారం అందించారు. ఈ సందర్భంగా ఆయన వారికి శుభాకాంక్షలు తెలియజేసి బాగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీ అండ్ ఏ సీజీఎం మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ పాల్గొన్నారు.

# ఘనంగా మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పుట్టిన రోజు వేడుకలు




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ వుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరువుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీకే మహేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి నుంచి పార్టీ నాయకులు, ఎంపీ ఈటల రాజేందర్ నివాసానికి తరలి వెళ్ళి ఆయనను కలిసి వూలబొకే, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఎంపీ రాజేందర్ చేత కేక్ కట్ చేయించి హ్యాపీ బర్త్ డే రాజేందర్ అన్న అంటూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వీకే మహేష్ ముదిరాజ్ మాట్లా డుతూ...జనం మెచ్చిన నాయకుడు,



జనం మనసు గెలిచిన నాయ కుడు మల్కాజిగిరి ఎంపీ, మన ఈటల రాజేందర్ అన్న అన్నారు. నిండు నూరేళ్ళు ఆయుః ఆరో గ్యాలతో ఎల్లప్పుడూ సుఖ సంతోషాల తో ఉం డాలని, దేవుడు ఆయ నకు మరింత శక్తిని ఇవ్వాలని ఆకాం క్షిం చారు. భవి ష్యత్ లో మరిన్ని ఉన్నత పదవులు పొంది ప్రజాసేవ చేయాలని కోరుకుం టున్నట్లు తెలిపారు. ఎంపీ ఈటల రాజేందర్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో బీజేపీ సీనియర్ నాయకులు జీడి.సుదర్శన్ గౌడ్, ధనుంజయ, మేకల మోహన్ యాదవ్, మడిపడిగ జగదీష్ గౌడ్, గణేష్ ముదిరాజ్, వెంకటేష్ ముదిరాజ్ తదితరులు ఉన్నారు.

# విద్యే జీవితానికి రక్ష : రవీందర్ యాదవ్

## చదువుల్లో విద్యార్థులు రాణించాలి

### మియాపూర్‌లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్, పెన్నులు అందజేత



శేరిలింగంపల్లి, మేజర్‌న్యూస్ః బంగారు భవిష్యత్ ను నిర్ణయించేది చదువేనని భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ వెల్లడించారు. కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత స్థానాల్లో నిలువాలని విద్యార్థులకు సూచించారు. గురువారం మియాపూర్ లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎగ్జామ్ ఫ్యాడ్ లు, పెన్నులను బహుమతికి అందజేశారు. పరీక్షల సమయం కావడంతో ఎవరూ ఆందోళన చెందకుండా, నిబద్ధతతో చదవితే మంచి మార్కులను సాధించడం సులువు అని స్టూడెంట్స్ కు సూచించారు. చదువుకు కుల, మతాలతో సంబంధం లేదని, ఉన్నత స్థానాల్లో నిలిచేందుకు ఉపయోగపడేది కేవలం చదువేనని వెల్లడించారు. చదువుల్లో రాణించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, స్కూల్ కి మంచి పేరును తీసుకురావాలన్నారు. చదువును బట్టి సమాజంలో గౌరవాలు దక్కుతాయన్నారు. ఎంత ఎత్తుకు ఎదగాలన్నా దానికి చదువు ఒక్కటే మార్గమన్నారు. పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులకు, చదివిన స్కూల్ కు మంచి పేరును తీసుకువచ్చేలా, భవిష్యత్ కి ఇప్పటి నుంచే బాటలు వేసుకుంటూ ముందుకు వెళ్లాలని రవీందర్ యాదవ్ విద్యార్థులకు సూచనలు చేశారు. పరీక్షల సమయం కాబట్టి విద్యార్థులు క్రమపద్ధతిలో చదివి మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు.

# గోకుల్ ప్లాట్స్‌లో ఆర్టీసీ నూతన బస్సులను ప్రారంభించిన పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ





మాదావూర్,మేజర్ న్యూస్ : మాదావూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్ కాలనీకి ఆర్టీసీ నూతన బస్సులను గురువారం పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆర్టీసీ అధికారులను కోరారు. ప్రయాణికులు అధికంగా ఉన్న ప్రాంతాల్లో ఆర్టీసీ బస్సులు నడపాలని, ఇబ్బందులు లేకుండా నిత్యం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. ఒక్క రోజు కూడా బస్సు సర్వీస్ అగకూడదని, పేద ,మధ్యతరగతి ప్రజలు, విద్యార్థులు, చిరు వ్యాపారస్థులు నిత్యం ప్రయాణం చేస్తారు అని , ఈ బసు సర్వీస్ లతో వారికి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు కాలనీ వాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# క్వాలిటీ ఫుడ్‌తోనే కస్టమర్ల ఆదరణ

## మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : క్వాలిటీ ఫుడ్ తోనే దాబా హోటల్స్ కు ఆదరణ పెరుగు తుందని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. బుధ వారం రాత్ర వినాయక్ నగర్ డివిజన్ బండ చెరువు సమీపంలోని సాయిబాబా దేవాల యం ఎదురుగా టిపిసీ గల్లిలో నూత నంగా నిర్మించిన దాబాను ఆయన ముఖ్య అతిథిగా హజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మైనంపల్లి హన్మంతరావు మాట్లాడుతూ.. భోజన ప్రియులు భిన్న రకాలైన టేస్టీ ఫుడ్ ను ఆశించి, హోటల్స్ కు వస్తుంటారని, అలాంటి వారికి శుచి, శుభ్రత నాణ్యత ప్రమాణాలతో మంచి ఫుడ్ అందిస్తే కస్టమర్లు మళ్ళీ మళ్ళీ మీ హోటల్స్ కే వస్తుంటారని తెలిపారు. క్వాలిటీ ఫుడ్ తోనే వినియోగ దారుల ఆదరణ మరింతగా పెరుగుతుందని ఆ దిశగా దాబా హోటల్స్ యాజమాన్యం చర్యలు తీసుకోవాలని మైనంపల్లి హన్మంత రావు సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు దినేష్ రెడ్డి, మహేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, కందడి అంజిరెడ్డి, కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ యాదవ్, బీకే శ్రీనివాస్, పోతుల వినోద్ యాదవ్, ఉమేష్ సింగ్, బాబు, సత్యనారాయణ, షకిల్, ధరణ్ కుమార్, సంతోష్ ముదిరాజ్, ఆగమయ్య, రాంచందర్, తదితరులు పాల్గొన్నారు

# సీఎంఆర్‌ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే






మల్కాజిగిరి, మేజర్ న్యూస్: సీఎంఆర్ఎఫ్ ని అర్హులైన పేదలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజ శేఖర్ రెడ్డి అన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని పలు డివిజన్లకు చెందిన సీఎంఆర్ఎఫ్ లబ్దిదారులకు గురు వారం ఎమ్మెల్యే తన క్యాంవు కార్యాలయం లో చెక్కులను పంపిణీ చేశారు. మొత్తం పదిహేను మంది లబ్దిదారులకు 6,58,500 (ఆరు లక్షల యాభై ఎనిమిది వేల అయిదు వందల రూపాయ లు) విలువ చేసే చెక్కు లను అందజేశారు. గౌతంనగర్ డివిజన్ కు చెందిన వైష్ణవదేవి రూ 14,000, కిరణ్ లోయ, రూ.60,000, శ్రీదేవి రూ 60,000, ఎలోన్ రూ 36, 000లు మంజూరైన సీఎంఆర్ ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ నాయకులు మేకల రాము యాదవ్, బైరు అనిల్ తదితరు లు పాల్గొన్నారు. అదే విధంగా మౌలాలి డివిజన్ కు చెందిన ఎస్.రవీంద్ర ప్రసాద్ కు రూ.60,000, అంజమ్మ రూ 51,000, వడ్డీ ప్రసాద్ రూ. 37,500 మంజూరైనాయి.ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ నాయకులు భాగ్యానంద్ రావు, అమీనుద్దీన్, గౌలీకర్ దినేష్ కుమార్, నవాబ్ తదితరులు పాల్గొ న్నారు. అలాగే 137 వినాయక్ నగర్ డివి జన్ తారకరామ నగర్ కు చెందిన పి.వరలక్ష్మి కి రూ 60,000, వినా యక్ నగర్ కు చెందిన కె.సాయిరాజ్ కు రూ.45,000 మంజూరైనా యి. ఈ చెక్కులను, ఎమ్మెల్యే బాధి తులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ..సీఎం సంక్షేమ సహాయనిధి పేదలు అనారోగ్యానికి గురైన సమయం లో వారికి ఆపన్న హస్తంలా ఉప యోగపడు తుంద న్నారు. అనారోగ్యంతో బాధప డుతున్న పేదలు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమం లో జేఏసీ నేత వెంకన్న, వినా యక్ నగర్ డివిజన్ అధ్యక్షులు తులసి సురేష్ , డివిజన్ కార్యదర్శి బాలకృష్ణ గుప్త, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుత్తి రాం చందర్, శ్రీనివాస్ యాదవ్, యు.సాయి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): మెదక్ జిల్లాకు చెందిన రామ గౌడ్ గుండె సమస్యపై పద్మావతి హాస్పిటల్లో చికిత్స పొందారు. ఈ సందర్భంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ శ్రీమతి శ్రీలత శోభన్ రెడ్డి , టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి తో కలిసి తార్నాక లోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో రామ గౌడ్ కి అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ...ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి పెట్టి, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేద ప్రజలకు సహాయం అందజేయడం జరుగుతోంది. ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు మరింత మందికి అందేలా కృషి చేస్తాం. ముఖ్యంగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న పేదలకు అవసరమైన సమయంలో తగిన సహాయం చేయడానికి ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుంది అని పేర్కొన్నారు.



మల్కాజిగిరి ఎంపీ, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటల రాజేందర్ జన్మదినం సందర్భంగా గురువారం మల్కాజిగిరి మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ ఎం. బాల్ లింగం, బిజెపి ఓబీసీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దొమ్మాటి సంతోష్ కుమార్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు.
-(మల్కాజిగిరి-మేజర్ న్యూస్):


# బడ్జెట్‌లో విద్యారంగానికి అన్యాయం

## విద్యారంగానికి అధిక నిధులు మంజూరు చేయకపోవడం సిగ్గు చేటు



సైఫాబాద్, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం బుధవారం అసెంబ్లీలో ఆర్థిక శాఖ మంత్రి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యరంగానికి తీవ్ర అన్యాయం జరిగిందని, అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఎ ఐ ఎస్ ఎఫ్ ) తెలంగాణ రాష్ట్ర నాయకుడు మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు సతీష్ కుమార్ ఆరోపించారు.ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025 -2026 సంవత్సర మొత్తం బడ్జెట్. 3,04,965 కోట్లు.విద్య రంగానికి కేవలం 23,108 కోట్లు (7.57%) నిధులు కేటాయించడం విద్యార్థి లోకానికి త్రివ అన్యాయం చేస్తుం దన్నారు. ప్రజా ప్రభుత్వం లో ప్రభుత్వ విద్యారంగం అభివృఎద్ధి నోచుకోదా.? ఎన్నికల మేనిఫెస్టోలో విద్యారంగానికి 15% నిధులు కేటాయిస్తాం అన్న మాట ప్రభుత్వం మర్చిపోయిందా అని నిలదీశారు. తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా రంగానికి నికి 30% నిధులు కేటాయించాలని అఖిల భారత విద్యార్థి సమైక్య డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు పూర్తయిన ఇప్పటికీ విద్యారంగా సమస్యలు పరిష్కారానికి నొచ్కోలేదని అన్నారు.అలాగే తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 15 నెలలు కానున్న విద్యాశాఖ మంత్రి లేకపోవడం చాలా విచారకర మన్నారు. ఇది విద్యా రంగంలో పాలనాపరమైన ప్రతికూల ప్రభావాన్ని చూవుతోందని అన్నారు. మంత్రిని నియమించడం ద్వారా విద్యా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం మరింత దృాఎష్టి సారించగలుగుతు ందని అభిప్రాయ పడ్డారు.కావున తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ బడ్జెట్లో విద్య రంగానికి 30% నిధులు కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.లేని యెడల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడు తామని హెచ్చరించారు.

## మహిళల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ఫ్రీడమ్ 30 మినిట్స్ మూమెంట్




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : మహిళల ఆరోగ్యంపై దృాఎష్టి పెట్టే విధంగా ఫ్రీడమ్ హెల్తీకుకింగ్ ఆయిల్స్ కొత్త ప్రచారాన్ని ప్రారంభించింది. ఫ్రీడమ్ 30 మినిట్ మూవ్మెంట్ పేరుతో ఈ ప్రచారం, రోజుకు 30 నిమిషాల వ్యాయామాన్ని ప్రోత్సహిస్తూ మహిళలను చైతన్యవంతం చేయడానికి రూపొందించబడింది.లాన్సెట్ (2022) నివేదిక ప్రకారం, భారతదేశంలోని 60 శాతం మంది మహిళలు తగినంత శారీరక శ్రమ చేయకపోవడం వల్ల అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. గుండె జబ్బులు 300 శాతం పెరిగినట్లు ఈ అధ్యయనం హెచ్చరించింది. ఈ గణాంకాల నేపథ్యంలో, ఫ్రీడమ్ ఈ ఉద్యమాన్ని ప్రారంభించింది. మహిళలు కుటుంబ సభ్యుల ఆరోగ్యంపై ఎక్కువ శ్రద్ధ పెట్టే వారు, కానీ తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తారు. ఈ ప్రచారం ద్వారా వారు తమ ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని ప్రోత్సహిస్తున్నాం, అని జెమిని ఎడిబుల్స్ ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పి. చంద్ర శేఖర రెడ్డి అన్నారు. అలాగే మార్కెటి ంగ్ జనరల్ మేనేజర్ చేతన్ పింపా ల్ఖుటే మాట్లాడుతూ ఆహారం ,వ్యాయామం, ఆరోగ్య సంరక్షణ ఇవన్నీ సమతుల్యంగా ఉండాలి అని మహిళలు తమ ఆరోగ్యాన్ని మెరుగు పరుచుకునే మార్గంలో మేము నిలుస్తామని అన్నారు ఫ్రీడమ్ హెల్తీ ఆయిల్స్ ఈ ఉద్యమం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహిం చడానికి నిబద్ధత ప్రకటించింది. రోజుకు 30 నిమిషాల వ్యాయామం మరియు సమతుల్య ఆహారాన్ని అలవర్చుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకంను అర్హులైన నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి- జి. ఆశన్న

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ జిల్లా వెనుకబడిన తరగతులకు చెందిన నిరుద్యోగ యువతీ,యువకులకు స్వయం ఉపాధిద్వారా ఆర్థిక పురోగతిని పెంపొందించాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా “రాజీవ్ యువ వికాసం”పథకంకు శ్రీకారంచుట్టిందని, ఈ పథకంకింద బి.సి. నిరుద్యో యువతకు స్వయం ఉపాధి పథకాలు అందించడానికి తగిన ప్రణాళికను రూపొందించడం జరిగిందని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఉప సంచాలకులు జి. ఆశన్న ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పథకంలో అర్హులైన అభ్యర్థులు ఈనెల 17వ తేదినుంచి ఏప్రిల్,4వ తేదివరకు తమ శాఖ వెబ్‌సైడ్‌ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆర్థిక ప్రమాణాలు,పథకాలు,ఇతర వివరాలనుకూడ తమ వెబ్‌సైడ్‌లో పొందుపర్చడం జరిగిందన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుని,ఆర్థిక ప్రగతిని సాధించాలని ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు లక్డికాపూల్‌లోని హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా వెనుకబడిన తరగతుల సేవా సహకార సంఘాల సంస్థ/జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కార్యాలయంను సంప్రదించాలని జి. ఆశన్న కోరారు.

## భారీగా పెరిగిన శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానం హుండీ ఆదాయం



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానము యొక్క 105 రోజుల హుండీ ఆదాయమును గురువారం దేవాదాయ శాఖ రంగారెడ్డి జిల్లా సహాయ కమీషనరు టి. శెఖర్ పర్యవేక్షణలో కార్యనిర్వహణాధికారి శ్యన్. లావణ్య ఆధ్వర్యములో ప్రారంభించారు. హాజరైన సిబ్బంది, భక్తుల సమక్షములో లెక్కించగా రూ.40,83,498/- మరియు 83 యు.ఎస్. డాలర్లు, 10 గ్రేట్ బ్రిటన్ పౌండ్స్, 10 అరబ్ దిర్హాంస్, 5 కెనడ డాలర్లు, 21 సింగపూర్ డాలర్లు, 70 నేపాల్ రూపాయలు, 10 యూరోలు, 1 అజర్ బైజాన్ మనత్ ఆదాయము ఆలయానికి భక్తుల ద్వారా సమకూరినట్లు వెల్లడించారు. ప్రస్తుతము వచ్చిన హుండీ అదాయము గతంలొ వచ్చిన సగటు ఆదాయముతో పోలిస్తే భారీగా పెరిగినది. హుండీ లెక్కింపు కార్యక్రమములో ఆలయ అర్చకులు కె. అంబయ్య, కె. సంతోష్ కుమార్, ఎస్. శ్రవణ్ కుమార్, సిబ్బంది యం. వెంకటయ్య, జి. రమాదేవి, టి. వేణు గోపాల్, స్వాతి, మాజీ ధర్మకర్తలు బబ్బూరి ఆనంద్ గౌడ్ మరియు శ్రీ శివ కేశవ స్వచ్ఛంద సేవా సమితి వాలంటీర్లు, భక్తులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ సిటీ పోలీసుల ఆధ్వర్యంలో చౌమొహల్లా ప్యాలెస్‌లో ఘనంగా ఇఫ్తార్ విందు కార్యక్రమం




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః పవిత్ర రంజాన్ మాసం పండుగను పురస్కరించుకుని బుధవారం సాయంత్రం పాత నగరంలోని చౌమొహల్లా ప్యాలెస్‌లో హైదరాబాద్ సిటీ పోలీసుల ఆధ్వర్యంలో నగర పోలీస్ కమీషనర్ సి.వి.ఆనంద్ అధ్యక్షతన దావత్ -ఈ- ఇఫ్తార్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు సీనియర్ అధికారులు,రాజకీయ నాయకులు, వివిధ ముస్లీం కుటుంబాలకు చెందిన సుమారు 1500 మందివరకు ఉపవాస దీక్షలోనున్న ముస్లీం భక్తులు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర బి.సి. వెల్ఫేర్ మంత్రి పొన్నం ప్రభాకర్,తెలంగాణ డి.జి.పి. డా. జితేందర్ , నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్‌లు ప్రత్యేకంగా ప్రసంగించి, అనంతరం ఇతర అతిథులతోకల్సి ఉపవాస దీక్షను విరమింపజేశారు. అనంతరం ముస్లీం సోదరులందరికి రంజాన్ పండుగ మాసం శుభకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఏమ్మెల్యేలు మీర్ జుల్ఫీకర్ ,జాఫర్ హుస్సేన్ మెరాజ్,అహ్మద్ బిన్ బలాల,నగర అదనపు పోలీస్ కమీషనర్ విక్రంసింగ్ మాన్,మేజర్ జనరల్ అజయ్ మిశ్రా,ఇతర సీనియర్ పోలీసు అధికారులు, మత పెద్దలు పెద్ద సంఖ్యలో ఇఫ్తార్ విందుకు హాజరయ్యారు.

## ఎంపి ఈటలకు అఖిల భారత విశ్వకర్మ మహాసభ ప్రతినిదుల శుభాకాంక్షలు

### పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో సత్కరించిన జగన్నాథం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃమాల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ పుట్టిన రోజును పురస్కరించుకొని మల్కాజ్‌గిరిలోని ఎంపి నివాసంలో ఏర్పాటు చేసిన పుట్టిన రోజు వేడుకల్లో అఖిల భారత విశ్వకర్మ మహాసభ ప్రతినిదులు పాల్గొని యంపి ఈటెల రాజేందర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం యంపికి పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో సత్కరించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసోజు శ్రీనివాసచారి, సలహాదారులు కనపర్తి లక్ష్మణాచారి, యూత్ అధ్యక్షులు కౌలె అభిషేక్, రాష్ట్ర కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## ఢిల్లీ సీఎంను కలిసిన బీజేపీ నేత గీతామూర్తి



ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కేజ్రీవాల్ ఆప్ పార్టీని బీజేపీ మట్టికరిపించడం గొప్ప చరిత్ర అని బీజేపీ నేత గీతామూర్తి అన్నారు. బీజేపీలో తనదైన పోరాటపటిమను ప్రదర్శించి ఢిల్లీముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చే పట్టిన రేఖాగుప్తా మరిన్ని గొప్పవిజయాలు సాధించాలని ఆకాంక్షించారు తెలంగాణసంస్థా గత ఎన్నికల కో రిటర్నింగ్ అధికారిణి, మహిళామోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు గీతామూర్తి. సీఎం రేఖాగుప్త నివాసంలో ఆమెను కలిసి అభినందించారు గీతామూర్తి.మోడీ మార్గదర్శకత్వంలో దేశంలో బీజేపీ సంపూర్ణవికాసం చెందుతుందని గీతామూర్తి పేర్కొన్నారు ః ముషీరాబాద్,మేజర్‌న్యూస్

## మల్కాజిగిరి నియోజకవర్గంలో రోడ్లు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి

### సీఎం రేవంత్ రెడ్డికి ప్రతిపాదనలు అందచేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి నియోజకవర్గంలో రోడ్లు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. గురు వారం ఆయన,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిన కలిసి ప్రతిపాదనలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... మల్కాజిగిరి నియోజకవర్గంలోని పలు సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృాష్టికి తీసుకుని వెళ్ళానన్నారు. ఇందులో భాగంగా మల్కాజిగిరి నియోజక వర్గానికి సిఆర్‌ఎంపీ రోడ్లు, జిహెచ్ ఎంసి రోడ్లు, అదనంగా మిలటరీ ఏరియా లలో రోడ్లు వేయాలని కోరుతూ ప్రతిపాదనలను అందజేసినట్లు ఆయన తెలిపారు.

# మన తొలి వెలుగు - తెలంగాణ వెలుగు

● ప్రజల పక్షాన నిరంతరం పనిచేసే వాడే నిజమైన జర్నలిస్ట్ ● ప్రశ్నించే గొంతుక, ఆలోచించే మేధావి ● జనం మెచ్చిన జర్నలిస్టు గంజి రఘు: సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి ● మన తొలి వెలుగు ప్రజల వెలుగు: ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ● అణగారిన వర్గాలకు అండా మన తొలి వెలుగు: ప్రజా గాయని విమలక్క ● బహుజనుల ప్రశ్నించే గొంతుక మనతులు వెలుగు: పృథ్విరాజ్ యాదవ్ ● గంజి రఘు నిజమైన జర్నలిజానికి ప్రతీక: సీనియర్ జర్నలిస్టు తెలంగాణ విఠల్ ● ప్రశ్నించే గొంతుకకు కేంద్ర బిందువు మన తొలి వెలుగు: ప్రసన్న హరికృష్ణ ● సమాజంలో అసమానతలను రూపుమాపడానికి ముందుకు రావాలి: బీసీ జర్నలిస్టుల సంఘం నేత సతీష్ కమల్ ● పర్యావరణ పరిరక్షణకు ముందుకు రావాలి: పర్యావరణవేత్త డాక్టర్ భద్ర ● ప్రజల కోసం న్యాయపోరాటం మన తొలి వెలుగు: అడ్వకేట్ శరత్ ● బీసీల పక్షాన నిలిచిన ఛానల్ మన తొలి వెలుగు: బీసీ సమాజ్ అధ్యక్షుడు సంగెం సూర్యారావు ● ప్రభుత్వాలను ప్రశ్నిస్తాం, జనం పక్షాన నిలబడతాం: మన తొలి వెలుగు సీఈవో గంజి రఘు









హైదరాబాద్, మేజర్ న్యూస్: మన తొలి వెలుగు తెలంగాణ వెలుగు అని సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి అన్నారు. మన తొలి వెలుగు రెండో వార్షికోత్సవ సందర్భంగా హైదరాబాద్ లో మన తొలి వెలుగు కేంద్ర కార్యాలయంలో వార్షికోత్సవ కార్యక్రమం జరిగింది, ఈ సందర్భంగా రాజకీయ ప్రముఖులు, మేధావులు, సీనియర్ జర్నలిస్టులు, ఆలోచనా పరులు, కవులు, కళాకారులు, ఉద్యమకారులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మన తొలి వెలుగు సీఈఓ గంజి రఘు తో పాటు జర్నలిస్టులు ఇతర సిబ్బందికి అతిథులు కేక్ తినిపించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి మాట్లాడుతూ ప్రజల కోసం పోరాటం చేసి ప్రశ్నించి ప్రజల పక్షాన నిలబడిన వారే నిజమైన జర్నలిస్టులని అన్నారు. జనం మెచ్చిన జర్నలిస్టు గంజి రఘు అని అభిప్రాయపడ్డారు. మన తొలి వెలుగు ప్రజల వెలుగు అని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అన్నారు. అణగారిన వర్గాలతో పాటు సామాన్య ప్రజలకు అండాగా మన తొలి వెలుగు నిలబడిందని ప్రజా గాయని విమలక్క అన్నారు. టీఎన్ఎన్ సీఈవో బీసీ ఉద్యమ నేత పృ ఎధ్విరాజ్ యాదవ్ మాట్లాడుతూ బహుజనుల ప్రశ్నించే గొంతుక మన తొలి వెలుగు అన్నారు. గంజి రఘు నిజమైన జర్నలిజానికి ప్రతీక సీనియర్ జర్నలిస్టు తెలంగాణ విఠల్ అభిప్రాయపడ్డారు. ప్రజల కోసం న్యాయపోరాటం మన తెలివి వెలుగు అని అడ్వకేట్ శరత్ పేర్కొన్నారు. బీసీ నేత, బధ్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృాఎష్ణ మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుకకు కేంద్ర బిందువు మన తొలి వెలుగు అన్నారు. బీసీ జర్నలిస్టుల సంఘం నాయకులు సీనియర్ జర్నలిస్ట్ సతీష్ కమల్ మాట్లాడుతూ సమాజంలోని అసమానతలు మాపడానికి మన తొలి వెలుగు కృాఎషి చేస్తుందన్నారు. ప్రముఖ పర్యావరణ వేత్త డాక్టర్ భద్ర మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం మన తొలి వెలుగు ముందుకు రావాలన్నారు. బీసీల పక్షాన నిలిచిన ఛానల్ మన తొలి వెలుగు అని బీసీ సమాజ్ అధ్యక్షుడు సంగెం సూర్యారావు అభిప్రాయపడ్డారు. మన తొలి వెలుగు సీఈవో గంజి రఘు మాట్లాడుతూ తాను జర్నలిస్టుగా మారిందే ప్రజల కోసమని, ప్రభుత్వాలను ప్రశ్నిస్తాం, జనం పక్షాన నిలబడతాం అని స్పష్టం చేశారు. భవిష్యత్తులో అందరి సహకారంతో మన తొలి వెలుగును సమాజానికి మరింత శోభ నిచ్చే వెలుగుగా మారుస్తామ న్నారు. మన తొలి వెలుగు ఛానల్ ను ఆదరిస్తున్న ప్రేక్షకులకు అభిమానులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.





# సునీతా విలియమ్స్, భారీ విల్ మోర్ క్షేమంగా భూమి చేరాలి

## ఆక్స్ ఫర్డ్ గ్రామర్ స్కూల్ విద్యార్థుల ఫ్లెక్సీల ప్రదర్శన

హైదరాబాద్ / మేజర్ న్యూస్ : సునీతవిలి యమ్స్, భారీ విల్మోర్ క్షేమంగా భూమిని చేరుకోవాలని, అ క్స్ ఫర్డ్ గ్రామర్ స్కూల్, విద్యార్థులు,అధ్యాపకులు హృాఎదయపూర్వకముగా స్వాగతిస్తున్నట్లు స్కూల్ కరస్పండెంట్, కట్టా ప్రభాకర్ వెల్లడించారు. 8 నెలల పాటు అంతరి క్షంలో చిక్కుకుపోయిన వారు సురక్షితంగా భూమికి చేరాలనే అద్భుత మైన బ్యానర్ ల ద్వారా ఆక్స్ఫర్డ్ గ్రామర్ స్కూల్ విద్యార్థులు ప్రదర్శించారు. సురక్షితంగా తిరిగి రావడానికి స్పేస్ ఎక్స్ చేసిన చారిత్రాత్మక ప్రయత్నాలను, విద్యార్థులు, ఆధ్యాపకులు ఈ అద్భుత అంతరిక్ష యాత్రను వీక్షించడానికి ఎదురుచూస్తున్నారన్నారు. వ్యోమగాముల పట్టుదలను, ధైర్యాన్ని వారు ప్రశంసించారు. స్పేస్ ఎక్స్ ఇంజనీర్లు, శాస్త్రవేత్తలు అకుంఠిత ప్రయత్నాల వల్ల రెస్క్యూ నౌక వలన ఇది సాధ్యమైనదని కొనియా డారు. ఈ సందర్భంగా విద్యార్థులు అంతరిక్ష పరిశోధనల పురోగతి గురించి, శాస్త్ర,సాంకేతిక రంగాలను ఎంచుకోవడానికి ఇటువంటి సంఘటనలు వారిని ప్రేరేపించే విధంగా ఉన్నాయని ఆయన ఉత్సాహం వ్యక్తం చేశారు. యువ అభ్యాసకులలో అంతరిక్ష శాస్త్రం పట్ల ఉత్సుకతను పెంచడానికి ఈ పాఠశాల ఒక నిదర్శనంగా నిలిచిందని .ఆక్స్ఫర్డ్ గ్రామర్ స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన బ్యానర్లతో విద్యార్థుల తల్లిదండ్రులు సెల్ఫీలు దిగి వ్యోమగాములతో కలిసి ఉన్నట్లుగా అనుభూతులను పొందారని కట్టా ప్రభాకర్ పేర్కొన్నారు.



# టిబి హారేగా -దేశ్ జీతేగా

● సంకల్పం ఉంటే ప్రతి ఒక్కటి సాధ్యమే -కార్పోరేటర్ ధర్పల్లి ● ప్రపంచంలోనే అత్యంత ప్రాణాంతకమైన ఇన్ఫెక్షన్ వ్యాధి టిబి ● సామాజిక కళంకం వలనే రోగ నిర్ధారణ లో జాప్యం ● ఇది దేశానికి అనారోగ్యం -మరణాలు- ఆర్థిక భారాన్ని సృష్టిస్తుంది -చీఫ్ పల్మోనాలజిస్ట్ డాక్టర్ సుధీర్ ప్రసాద్




కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :మార్చి 24న ప్రపంచ టిబి దినోత్సవం సందర్భంగా, గ్లెనీగల్స్ అవేర్ హాస్పిటల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ కరుణాకర్ రెడ్డి పర్యవేక్షణలో ఒక అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి లింగోజిగూడ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీబి వ్యాధిని దేశం నుండి 2025 వరకు పాౖరద్రోలాలని 2017 లోనే దేశ ప్రధాని పిలువునిచ్చారని గుర్తు చేశారు. కానీ అవగాహన లోపంతో సాధ్యపడలేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా సంకల్ప కృాఎషితో ప్రతి ఒక్కరు పాటుపడి వ్యాధిని సమూలంగా నిర్మూలించేందుకు మార్చి 24న ప్రపంచ టీవీ దినోత్సవ సందర్భంగా ప్రతిజ్ఞ వునాలని పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో, చీఫ్ పల్మోనాలజిస్ట్ డాక్టర్ సుధీర్ ప్రసాద్ మాట్లాడుతూ, క్షయవ్యాధి (టిబి) ప్రపంచంలోనే అత్యంత ప్రాణాంతకమైన ఇన్ఫెక్షన్ వ్యాధిగా మిగిలిపోయిందని, 2023లో 1.25 మిలియన్ల టిబితో మరణించారని, 2023లో 10.8 మిలియన్ల మంది టిబి బారిన పడ్డారని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా టిబి కేసుల్లో 1/3 వంతు భారతదేశం వాటా ఇస్తుంది. టిబి నయం చేయగల వ్యాధి, కానీ ఈ వ్యాధి గురించి సామాజిక కళంకం కారణంగా, రోగ నిర్ధారణ మరియు చికిత్సలో ఆలస్యం జరుగుతుంది, ఇది దేశానికి అనారోగ్యం, మరణాలు మరియు ఆర్థిక భారాన్ని కలిగిస్తుంది. ముందస్తు రోగ నిర్ధారణ మరియు చికిత్స వ్యాధిని నయం చేయడానికి మరియు వ్యాప్తిని నివారించడానికి సహాయపడుతుంది. భారత క్షయవ్యాధి సంఘం (టి ఎ ఐ) కళంకానికి వ్యతిరేకంగా చర్య అనే ప్రచారాన్ని ప్రారంభించింది ఐఎంఎ మరియు టిఎఐ కళంకాన్ని ఎదుర్కోవడానికి మరియు మన దేశం నుండి టిబిని తొలగించడానికి భాగస్వామ్యం కలిగి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ సంవత్సరం (2025) థీమ్: అవును! మనం ని అంతం చేయగలం;వ్యక్తిగతంగా, స్థానిక ప్రాంతాలుగా, జాతీయంగా మనమందరం కలిసి ని నిర్మూలించగలం. హారేగా - దేశ్ జీతేగా అంటూ గ్లెనీగల్స్ అవేర్ హాస్పిటల్ వైద్యులు మరియు సిబ్బంది ఈ ప్రాణాంతక వ్యాధిని నిర్మూలించడానికి అవగాహన కల్పించడానికి ప్రతిజ్ఞ చేశారు.

## కంటోన్మెంట్‌లో అభివృద్ధి పనులను జూన్ మాసంలోగా పూర్తి చేయాలి-రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: కంటోన్మెంట్ నియోజకవర్గంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను జూన్ మాసంలోగా పూర్తి చేయాలని రాష్ట్ర బి.సి. సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం కంటోన్మెంట్‌లో ఆశా ఆఫీసర్స్ కాలనీనుంచి రైల్వే స్టేషన్‌వరకు రూ. 1.15కోట్ల వ్యయంతో నిర్మించనున్న సి.సి. రోడ్డు పనులకు రాష్ట్ర మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కంటోన్మెంట్‌లో రూ.9.40కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకుంటున్నామని,వీటిని జూన్ మాసంలోగా పూర్తి చేయాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంకు సంబంధించిన సమస్యలను స్థానిక ఏమ్మెల్యే శ్రీగణేష్ ,రాష్ట్ర ముఖ్యమంత్రి,మంత్రులవద్దకు తీసుకెళ్ళి చర్చిస్తారని,సమస్యలను ఏప్పటికప్పుడు పరిష్కారం అవుతాయన్నారు. పదవ తరగతి పరీక్షలు ఎంతో కీలకమైనవని,తల్లిదండ్రులు టి.వి.సీరియల్‌లను బంద్ చేయాలని, పరీక్షలు రాసే విద్యార్థిని,విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రత్యేకంగా శుభకాంక్షలు తెలుపుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏమ్మెల్యే శ్రీగణేష్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, కంటోన్మెంట్ జాయింట్ సి.ఈ.ఓ. పల్లవి, అధికారులు దదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీక : బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీఆర్





నిజాంపేట్ మేజర్ న్యూస్ : ముస్లిం సోదరులు రంజాన్ మాసం అంతా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారని, పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రతీక అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీఆర్ అన్నారు. గురువారం 129 సూరారం డివిజన్ షాపూర్ నగర్ ప్రధాన రహదారిలోని ఎం.జె గార్డెన్స్ నందు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ఆధ్వర్యంలో ఘనంగా దావత్ - ఇ - ఇఫ్తార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ బిఆర్ఎస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శంభీపూర్ రాజు ముఖ్య అతిథులుగా హాజరై ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీక అని అన్నారు. మతాలకతీతంగా ఇతరులు ఇఫ్తార్ విందులో పాల్గొనడం సోదరభావాన్ని పెంచి లౌకిక విలువలను కాపాడుతాయని అన్నారు. ముస్లిం సోదరులు నెలరోజులపాటు అత్యంత కఠిన నియమాలతో ఆ అల్లాను ప్రార్ధిస్తారని, అల్లా దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలన్నారు. అనంతరం ముస్లిం సోదరులకు ఖర్జూర తినిపిస్తూ ఉపవాసాన్ని విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో పలు డివిజన్ల కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గ నాయకులు, మతపెద్దలు, మైనార్టీ నాయకులు, మైనారిటీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం ఐలయ్య గౌడ్



కొంపల్లి మేజర్ న్యూస్ : సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని రాష్ట్రీయ దళిత సేన ఓబీసీ జాతీయ అధ్యక్షుడు ఐలయ్య గౌడ్ అన్నారు. గురువారం డాక్టర్ జాంగిర్ హుస్సేన్ అధ్యక్షతన జగద్గిరిగుట్ట రాష్ట్రీయ దళిత సేన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగినది. ఈ సమావేశంలో ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్రీయ దళిత సేన ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో బడుగు బలహీన వర్గాలకు మైనార్టీలకు అండగా నిలబడి సామాజిక న్యాయం కల్పించింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. తెలంగాణలో కుల గణన జరిపి బీసీలకు 42 శాతం ఎస్సీ వర్గీకరణ శాసనసభలో ఆమోదించి చట్టాన్ని తయారుచేసిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజలు రుణపడి ఉంటారని అన్నారు. అనంతరం రాష్ట్రీయ దళిత సేన మైనార్టీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ సయ్యద్ జాంగిర్ హుస్సేన్ మాట్లాడుతూ భారతదేశంలో మైనార్టీలకు అనేక అవకాశాలు కల్పించిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కొనసాగిస్తూ ఇచ్చిన హామీలను గ్యారెంటీలను అమలు చేస్తున్నందుని, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ దళిత సంఘాలు పూర్తి మద్దతు ఉంటుందని అన్నారు. రాష్ట్రీయ దళిత సేన జాతీయ చైర్మన్ జేబీ రాజు ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినీ కలిసి హైదరాబాదులో లక్ష మందితో అభినందన బహిరంగ సభ ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ భూదల అమర్ బాబు, రాష్ట్రీయ దళిత సేన అధ్యక్షులు జేమ్స్, ప్రధాన కార్యదర్శి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి రోడ్ నెంబర్ వన్ లోని నాయి బ్రాహ్మణ కమిటీ హాల్ లో నాయి బ్రాహ్మణ మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు దుర్గారాణి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఉన్నత స్థాయిలో విధులు నిర్వహిస్తున్న నాయి బ్రాహ్మణ మహిళలు ముఖ్య అతిథులుగా పాల్గొని తమ అమూల్యమైన సందేశాలను ఇచ్చారు. నాయి బ్రాహ్మణ మహిళలు వెనకడుగు వేయకుండా ఆత్మస్థైర్యంతో ముందుకు సాగుతూ తమ లక్ష్యాన్ని సాధించాలని పిలువునిచ్చారు. సమాజంలో తమకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకోవాలని అన్నారు. అనంతరం నాయి బ్రాహ్మణ మహిళలను శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## టీపిసిసి కార్యదర్శి, పి. రాజు చారి, నరసింహలకు మాతృ వియోగం



హైదరాబాద్ / మేజర్ న్యూస్:తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర కార్యదర్శి, పడకంటి రాజు చారి, నరసింహ ల మాతృాఎ మూర్తి, పడకంటి దమయంతి గురువారం తుది శ్వాస విడిచారు. ఆమె 90సంవత్సరాలు నిండినా సేవా గుణాన్ని వీడలేదు. తనకు ఉన్నదానిలో కొంత పేదలకు, అనాదలకు, పిల్లలకు తోచిన సయాన్ని అందించేవారు. కొంతకాలంగా వృాఎద్ధాప్యం కారణాలు, అనారోగ్య సమస్యలతో బాధపడుతూ, బర్కత్ పురాలోని,వుడ్ ల్యాండ్ ఆసుపత్రి లో తుది శ్వాస విడిచారు. బుధవారం అంతిమ సంస్కారలు పూర్తి చేశారు. నల్లకుంట పాత రామాలయం వీధులు దమయంతి అభిమానులతో నిండిపోయింది,

# యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌లో విద్యార్థులకు అడ్మిషన్ పత్రాలను అందజేసిన నగర పోలీస్ కమిషనర్ సి.వి.ఆనంద్




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ వెబ్‌సైట్‌ను ప్రారంభించి,అనతరం అడ్మిషన్లను అధికారింగా ప్రారంభోత్సవం చేశారు. ఈమేరకు గురువారం మంచిరేవులలోని వై.ఐ.పి.ఎస్. క్యాంపస్‌లో ప్రత్యేకంగా లాట్ డ్రాను లాంఛనంగా కమీషనర్ సి.వి. ఆనంద్ ప్రారంభించారు. ఈ డ్రాలో పేరు వచ్చిన వారికి యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌లో తగిన ప్రవేశం కల్పించడం జరుగుతుందని కమీషనర్ సి.వి. ఆనంద్ తెలిపారు. ఈ పాఠశాలలో ఒకటవ తరగతినుంచి 5వ తరగతివరకు స్వయంగా డ్రా నిర్వహించి, తల్లిదండ్రులకు అక్కడికక్కడే అడ్మిషన్ పత్రాలను అందజేశారు. ప్రతి తరగతిలో 40 సీట్లు (20 యూనిఫాం ధరించిన సర్వీస్ సిబ్బంది పిల్లలకు,20 సాధారణ ప్రజలకు కేటాయించడం జరిగిందని కమీషనర్ తెలిపారు. తరగతులవారిగా మొదటి బ్యాచ్ విద్యార్థులకు ప్రత్యేకంగా స్వాగతం పలికేందుకు క్యాంపస్‌ను సిద్ధంగా ఉంచామని, ఈ పాఠశాలలో ప్రవేశ ప్రక్రియలో నిష్పాక్షికత ,పారదర్శకతకు తన నిబద్ధతను కొనసాగిస్తుందని, ఈ స్కూల్‌కు మంచి స్పందన వచ్చిందని,అడ్మిషన్లకోసం అధికంగా దరఖాస్తులు రావడంతో, పాఠశాల కమిటీ ఎంతో పారదర్శకతను నిర్ధారించడానికి లాటరీ ఆధారిత ప్రవేశ విధానాన్ని అమలుచేసిందన్నారు. ప్రస్తుతం పాఠశాలలో అడ్మిషన్ల ప్రక్రియ విజయవంతంగా పూర్తి అయిందని,బహుళ తరగతులలోని మొదటి బ్యాచ్ విద్యార్థులను స్వాగతించేందుకు వై.ఐ.పి.ఎస్.సిద్ధంగా ఉందని, ఏప్రిల్ నెల మొదటి వారంలో ఈ పాఠశాలను రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి చేతులమీదుగా ప్రారంభిస్తారని నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ తెలిపారు.

## అంతర్‌రాష్ట్ర గంజాయి సరఫరాదారులను పట్టుకున్న సౌత్ ఈస్ట్ టాస్క్‌ఫోర్స్–ఆఫ్జల్‌గంజ్ పోలీసులు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నగర కమీషనర్ టాస్క్‌ఫోర్స్,సౌత్ ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్,ఆఫ్జల్‌గంజ్ పోలీసులుకల్సి,ముగ్గురు అంతర్ రాష్ట్ర గంజాయి సరఫరాదారులను పట్టుకుని,వారివద్దనుంచి ఏడు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు నగర టాస్క్‌ఫోర్స్ అదనపు డి.సి.పి. అందె శ్రీనివాసరావు తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయ.....ఓడిశా రాష్ట్రానికి చెందిన సంజయ్,ధనేశ్వర్,రాజులు స్నేహితులు,వీరంతాకల్సి ఓడిశానుంచి హైదరాబాద్ నగరానికి అక్రమంగా గంజాయిని సరఫరా చేసేవారు. బుధశారం తమ పోలీసులకు విశ్వాసనీయమైన సమాచారం మేరకు ఒడిశానుంచి 7 కిలోల డ్రై గంజాయిని ధూల్‌పేట్ నివాసి సతీష్‌సింగ్‌కు అందజేసేందుకు గౌలిగూడలోని శ్రీరామ్ మందిర్ సమీపంలోగల బస్ పార్కింగ్‌వద్ద ఈ ముగ్గురు నిషేధిత 7కిలోల గంజాయిని అందించేందుకు సిద్ధమవుతుండగా, ఆఫ్జల్‌గంజ్ పోలీసులతోకల్సి తమ పోలీసులు ఆ ముగ్గురు నిందితులను పట్టుకుని,వారినుంచి రూ.2,45,000లక్షల విలువగల 7కిలోల డ్రై గంజాయిని స్వాధీనం చేసుకుని,విచారణ నిమిత్తం వారిని ఆఫ్జల్‌గంజ్ పోలీసులకు అప్పగించినట్లు అదనపు డి.సి.పి. అందె శ్రీనివాసరావు తెలిపారు. ఈ దాడి కేసులో ఇన్‌స్పెక్టర్ ఎస్. సైదాబాబు,ఆఫ్జల్‌గంజ్ ఇన్‌స్పెక్టర్ ఎన్.రవి, ఎస్.ఐ.లు పి. సాయిరాం,ఎస్.కె. కవీఉద్దీన్,ఎం. మధు,ఆఫ్జల్‌గంజ్ ఎస్.ఐ. ఎన్. జగదీష్



పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పద్మ శ్రీ మందా కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

### ఎబిసిడి వర్గీకరణ సాధించిన ఘనత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ




బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 20): బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఏబిసిడి వర్గీకరణ సాధించిన ఘనత జననేత చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎమ్మార్పీఎస్ అనుబంధ విభాగాల ఆధ్వర్యంలో బాలాపూర్ మహనీయుల చౌరస్తాలో ఎస్సీ రిజర్వేషన్ ఏ బి సి డి వర్గీకరణకు తెలంగాణ అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోద తెలపడం వల్ల పద్మశ్రీ జననేత మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం ఘనంగా నిర్వహించారు. త్యాగ ఫలితమే గుర్తుగా అమరవీరులకు ఘన నివాళులర్పించారు. మండల ఎమ్మార్పీఎస్ ఇన్చార్జి తొట్ల శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ...ఎస్సీ వర్గీకరణ చట్టం మందకృష్ణ మాదిగ శ్రమ ఫలం, అమరుల త్యాగ ఫలం, ఉద్యమ అమరుల త్యాగాల సాక్షిగా వర్గీకరణ సాధించమన్నారు.ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లు తెలంగాణ అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదం పొందడం అంటే ముప్పై సంవత్సరాల కాలంగా సామాజిక ఉద్యమ నేత మందకృష్ణ మాదిగ శ్రమ ఫలితం మాదిగ అమరుల త్యాగ ఫలితమే అని గుర్తు చేసుకున్నారు. సామాజిక న్యాయం అయిన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధన కోసం మందకృష్ణ మాదిగ ముప్పై ఏండ్లుగా అనేక పోరాటాలు అడ్డంకులు, నిర్బంధాలు నిందలు అరెస్టులు, జైళ్ళు చివరకు ఉద్యమంలో ప్రాణత్యాగాలు జరిగి చివరకు లక్ష్యాన్ని సాధించడం జరిగిందని తెలియజేశారు. మాదిగ అమరుల త్యాగ ఫలంగా వారి త్యాగాలను తలుచుకొని ఉద్యమనేత మందకృష్ణ మాదిగ శ్రమ ఫలంగా ఆయన చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం జరిగిందన్నారు.అదేవిధంగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధినేత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మాదిగ జాతి పక్షాన ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి, అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ లోనున్న మాదిగ నాయకులు కార్యకర్తలు విజయోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకుల మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మాదిగ, రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ ముచ్చర్ల ఆనంద్ మాదిగ,బాలాపూర్ మండల్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ తొట్ల శ్రీనివాస్ మాదిగ, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి సీనియర్ నాయకులు ఆలంపల్లి అంజయ్య మాదిగ,చాగంటి పుల్లయ్య మాదిగ, పగడాల వెంకటేష్ మాదిగ, దాసరి మహేందర్ మాదిగ, ఆర్టీసీ నరసింహ మాదిగ, మే స్వామి మాదిగ, సిహెచ్ వెంకటేష్ మాదిగ, చిన్న బాలరాజ్ మాదిగ, దేరంగుల రమేష్ వడ్డెర, కందుకూరి రాము మాదిగ, అంజయ్య మాదిగ, మే ఆనంద్, కాంగ్రెస్ పార్టీ మీర్పేట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు మాదరి శ్రీనివాస్ మాదిగ, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు క్యారగారి శ్రీధర్ మాదిగ, కాంగ్రెస్ పార్టీ మాజీ కార్పొరేటర్ ఓం ప్రకాష్ మాదిగ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగయ్య మాదిగ, టి. కృష్ణ మాదిగ, దాసరి ప్రభాకర్ మాదిగ, తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈటల రాజేందర్ పుట్టినరోజు వేడుకలు – గంజి వంశీ





సికింద్రాబాద్ మేజర్ న్యూస్; తెలంగాణ ఉద్యమ కారులు నాడు తెలంగాణ ఉద్యమ సాధనలో చాలా మంది ఓయూ విద్యార్థులు జైలు లో ఉన్నప్పుడు నేను ఉన్నా అని చాలా మంది విద్యార్థులకు స్వంతంగా బెయిల్ ఇప్పించిన ప్రజల మనిషి మన బీసీ ల ముద్దు బిడ్డ బీజేపీ మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు అన్న శ్రీ ఈటల రాజేందర్ అన్న గారి నివాసం (శామీర్ పేట్) జన్మదిన వేడుకలలో పాల్గొన్న తెలంగాణ బీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండేటి శంకర్ వార్డ్ 2 కాంటోన్మెంట్ బీజేపీ సీనియర్ నాయకులు గంజి వంశీ, రాము మహేందర్ సింగ్ తదితరులు పాల్గొని ఈటలకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపదం జరిగింది

## దివ్యాంగులకు యూనిక్ డిజిబిలిటీ ఐడెంటిటీ కార్డ్సు జారీ–డి.ఆర్.ఓ. ఈ. వెంకటచారి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃహైదరాబాద్ జిల్లాలో దివ్యాంగులకోసం జారీచేసే యూనిక్ డిజిబిలిటీ ఐడెంటిటీ కార్డును ఏవిధంగా పొందవచ్చునో అనే అంశంపై వివిధ రకాల దివ్యాంగుల ప్రతినిధులతో జిల్లా రెవెన్యూ అధికారి ఈ. వెంకటాచారిర వివరించారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వివిధ రకాల దివ్యాం ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో యుడిఐడి కార్డును ఏవిధంగా పొందవచ్చునో వివరించారు. దివ్యాంగులు అడిగిన వివిధ రకాల ంశయాలకు డి.ఆర్.ఓ. చాలా ఓపికగా సమాధానం ఇచ్చారు.ఈ యుడిఐడి కార్డు ఆనేది కొత్తగా ఇస్తున్న కారణంగా దివ్యాంగ మిత్రులకు వచ్చే వివిధ రకాల అనుమానాలను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఒక సెల్‌ను ఏర్పాటు చేస్తామని, కార్యాలయ పని దినాల్లో కలెక్టర్ కార్యాలయంలో అందుబాటులో ఉంటుందన్నారు. యుడిఐడి కార్డు అనేది ఏలాంటి అవకతవకలు లేకుండా జారీ చేసే విధంగా కఠిన చర్యలు తీసుకుంటామని, ఈ కార్డు కోసం అన్ని మీ సేవా కార్యాలయాల్లో ఉచితంగా దరఖాస్తు చేసుకునేవిధంగా తగిన సౌకర్యాన్ని కల్పించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ సంచాలకులు వికలాంగులు,వయో వృద్ధులు,ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ తరపున రాజేందర్,సి.సెక్షన్ సూపరింటెండెంట్ సునీత, వివిధ రకాల దివ్యాంగ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి మల్లికార్జున్ మాతృమూర్తి భారతమ్మ పార్థివదేహానికి నివాళి

బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 20): బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బడంగ్పేట్ గ్రామ వాస్తవ్యులు భారతీయ జనతా పార్టీ మాజీ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి దొడ్డి మల్లికార్జున్ మాతృమూర్తి దొడ్డి భారతమ్మ పరమావధించారు. వారి పార్థివదేహానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీరాములు మాట్లాడుతూ.. భారతమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు బిజెపి సీనియర్ నాయకులు గ్రామ పెద్దలు తదితరులు భారతమ్మ పార్థివ దేవానికి నివాళులు అర్పించారు.

## కిడ్స్ క్లబ్ ప్లే స్కూల్‌ను ప్రారంభించిన మాజీ మేయర్

బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 20):మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఆల్మాస్ గూడ మధురా నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన కిడ్స్ క్లబ్ ప్లే స్కూల్ ని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి ప్రారంభించారు. అదేవిధంగా బడంగ్పేట్ వాస్తవ్యులు దొడ్డి మల్లికార్జున్ మాతృమూర్తి దొడ్డి భారతమ్మ మృతి చెందిన విషయం తీసుకొని మృతి దేవానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నాయకులు జక్కిడి విష్ణువర్ధన్ రెడ్డి, చిగిరింత భాగ్యలక్ష్మి, ఎదుల్ల ప్రతా ప్ రెడ్డి, నిర్వాహకులు సైదేశ్వర్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# పేదోడి ఫ్రిడ్జ్‌కు భలే గిరాకీ

**- దంచికొడుతున్న ఎండలు**

**- కుండలో నీటికి ప్రాధాన్యమిస్తున్న ప్రజలు**

**- వివిధ రకాలుగా కుండలు, రంజన్లు, మట్టి బాటిళ్లు..**

హయత్ నగర్, మేజర్ న్యూస్: పేదోడి ఫ్రిడ్జికి భలే కిరాకీ పెరిగింది. పేదలలకు రంజన్లు, మట్టి కుండలే ఫ్రిజ్‌లుగా మారాయి. ఎండలు కొడుతుండడంతో మట్టికుండలు, రంజన్లకు గిరాకీ పెరిగింది. పొద్దంతా ఎండలు మండడంతో చల్లటి నీటిని తాగేందుకు కుండలు, రంజన్లను ఇప్పటి నుంచే వినియోగదారులు కొనుగోలు చేస్తున్నారు. మట్టి కుండల్లో నీటిని నిల్వ చేయడం రసాయన రహితంగా ఉంటాయి.

ఆధునిక కాలంలోనూ ఆధరణ ఎక్కువ..

ఆధునిక ఏఐ టెక్నాలజీ కాంలోనూ కొంతమంది పాతకాలం పద్ధతులనే వాడుతున్నారు. అలాంటి మట్టి కుండకు ఎంతటి ప్రాధాన్యత ఉన్నతో అర్థం చేసుకోవచ్చు. ఈ నీటిని తాగడం వల్ల జీవక్రియ, జీర్ణక్రియ బాగుంటుందని పెద్దలు చెబుతుంటారు. మట్టికుండని వాడితే సహజంగానే నీరు చల్లగా మారుతుంది. మట్టి కుండలు రంధ్రాల స్వభావాన్ని కలిగి ఉంటాయి. ఇది నీరు నెమ్మదిగా గోడల గుండా వెళ్లి ఉపరితలంపై ఆవిరైపోయేలా చేస్తుంది. ఎండకాలంలో. ఎక్కువగా చల్లగా ఉండి గొంతులో అసౌకర్యాన్ని కలిగించే ఫ్రిజ్ నీటిలా కాకుండా మట్టి కుండలోని నీరు సహజంగానే పరిపూర్ణమైన, రీఫ్రెషింగ్ టెంపరేచర్‌కి చల్లబడుతుంది. కాబట్టే ఆధునిక కాలంలోనూ ప్రజలు మట్టి కుండనే ఎక్కువగా ఆధరిస్తుంటారు.



సౌకర్యవంతమైన ధరల్లో..

నెల ముందునుంచే ఎండలు మండిపోతున్నాయి. రాత్రంతా చల్లగా ఉన్నా పొద్దంతా వేడితో జనాలు విలవిలలాడుతున్నారు. హయత్ నగర్ మండల కేంద్రంతోపాటు మన్సూరాబాద్, నాగోల్ డివిజన్లలో మట్టి కుండలతో పాటు రంజన్లు, మట్టి పాత్రల విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేశారు. దీంతో కుండల దుకాణాల్లో విక్రయాలు జోరందుకున్నాయి. ఒక్కో రంజన్ రూ.100 నుంచి రూ 250 పైగా ధర పలుకుతున్నది. రంజన్లకు నల్లాలు బిగించి విక్రయిస్తున్నారు. రజన్లకు నల్లా బిగిస్తే మరో రూ.50 అదనంగా తీసుకుంటున్నారు. అంతేకాకుండా వాటర్ బాటిళ్లలా, కుండ బాటిళ్లు కూడా లభిస్తుండడంతో విద్యార్థులు కూడా ఆయా బాటిళ్లను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు.

## వివాహ విందులో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి కుమారుడు కొలన్ వెంకట్ రామ్ రెడ్డి వివాహ విందు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ ఎం సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ పోరాటానికి గొప్ప విజయం లభించింది : చింతకింది సురేశ్



దుండిగల్ మేజర్ న్యూస్ : ఎస్సీ వర్గీకరణ బిల్లును రాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించడం ఎంతో సంతోషంగా, దీంతో దశాబ్దాలుగా జరుగుతున్న ఎస్సీ వర్గీకరణ పోరాటానికి గొప్ప విజయం లభించిందని దుండిగల్ మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతకింది సురేశ్ పేర్కొన్నారు. గురువారం కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ ఆశయం ప్రకారం ఎన్నో దశాబ్దాల ఎస్సీ వర్గీకరణ ఆకాంక్షను నెరవేర్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చిత్రపటానికి దుండిగల్ మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతకింది సురేశ్ అధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించి కృ్ఎతజ్ఞతలు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ ఛైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రాము గౌడ్, జిల్లా కిసాన్ సెల్ అద్యక్షులు కర్రోల్ల సదానందం, దుండిగల్ మున్సిపాలిటీ ఓబిసి సెల్ అధ్యక్షులు కుమార్ యాదవ్, అర్కల విజయ్ గౌడ్, పరశురాం గౌడ్, రాహుల్, ధర్మారెడ్డి, చెవిటి శ్రీనివాస్, దుండిగల్ మున్సిపాలిటీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వికలాంగులకు తీవ్ర అన్యాయం చేశారు: ఎన్.వినయ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రం శాసన సభలో ప్రవేశ పెట్టిన బడ్జెట్లో వికలాంగులకు తీవ్ర అన్యాయం చేసిందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు ఎన్. వినయ్ విమర్శించారు. వికలాంగుల శాఖకు కనీసం 100 కోట్లయినా విడుదల చేస్తారేమో అనుకున్నామని, కనీసం రూ 50 కోట్లు విడు దల చేయలేదు. పెన్షన్స్ మాటే లేదు. పెంచిన పెన్షన్స్ వికలాంగులకు రూ. 6000, వృాఎద్దులు, వితంతువులు, ఒంటరి మహిళలకు పెన్షన్స్ రూ. 4000, కొత్తగా దరఖాస్తు చేసుకున్న పెన్షన్స్ కోసం బడ్జెట్ పెట్టకపోవడం శోచనీయ మన్నారు. ఈ బడ్జెట్లో అయినా తమకు పెన్షన్స్ వస్తాయని కొత్తగా పెన్షన్స్ కోసం దర ఖాస్తు చేసుకొని ఎదురు చూసిన వాళ్ళకు నిరాశే మిగిలిందని వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెంచిన పెన్షన్స్, కొత్తగా పెట్టుకున్న పెన్షన్స్ కోసం ప్రత్యేక బడ్జెట్ ఏర్పాటు చేయాలని వినయ్ విజ్ఞప్తి చేశారు

# యుద్ధంతో అల్లకల్లోలం.. అయినా కలల సాకారం

▶▶ ఉజ్బెకిస్థాన్‌లో ఎంబీబీఎస్ పూర్తిచేసిన 150 మంది భారతీయ విద్యార్థులు ▶▶ స్నాతకోత్సవానికి హాజరైన ఏఐజీ ఆస్పత్రి వ్యవస్థాపకులు డాక్టర్ నాగేశ్వరరెడ్డి ▶▶ 76% ఎఫ్ఎంజీఈ ఉత్తీర్ణతతో హ్యాట్రిక్ సాధించిన నియో ఇన్స్టిట్యూట్ విద్యార్థులు




హైదరాబాద్, మేజర్ న్యూస్: ఉజ్బెకిస్థాన్‌లో విజయవంతంగా ఎంబీబీఎస్ పూర్తిచేసిన 150 మంది భారతీయ విద్యార్థుల స్నాతకోత్సవం నగరంలోని ఏఐజీ ఆస్పత్రిలో గురువారం ఘనంగా జరిగింది. నియో ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నియో విద్యార్థుల గ్రాడ్యుయేషన్ ఏఐజీలో వరుసగా మూడో సంవత్సరం నిర్వహించారు. అత్యంత నైపుణ్యం కలిగిన వైద్య విద్యార్థులను తీర్చిదిద్దడంలో నియో ఖ్యాతి మరోసారి రుజువైంది. రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధం మొదలయ్యాక వీరందరినీ ఉక్రెయిన్ నుంచి ఉజ్బెకిస్థాన్‌కు తరలించారు. ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేట్ ఎగ్జామినేషన్ (ఎఫ్ఎంజీఈ)లో నియో విద్యార్థుల అసాధారణ విజయం. ఈ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. ఉజ్బెకిస్థాన్‌లో ఎంబీబీఎస్ పూర్తి చేసిన 150 మంది విద్యార్థుల్లో 114 మంది (76%) విద్యార్థులు తమ తొలి ప్రయత్నంలోనే ఎఫ్ఎంజీఈలో ఉత్తీర్ణులయ్యారు. పద్మవిభూషణ్ అవార్డు గ్రహీత, ఏఐజీ హాస్పిటల్స్ ఛైర్మన్ డాక్టర్ డి.నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల అంకితభావాన్ని, నియో ఇన్ స్టిట్యూట్ అందించిన మద్దతును కొనియాడారు. వైద్య నిపుణులు వృత్తి పవిత్రతను కాపాడాలని, శ్రేష్ఠత కోసం నిరంతరం కృషి చేయాలని ఆయన ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పలువురు విద్యార్థులను సన్మానించారు. డాక్టర్ జె.తరుణం బంగారు పతకం, డాక్టర్ పి.యశ్వంత్ రజత పతకం, డాక్టర్ ఎస్.నితేష్ కాంస్య పతకం సాధించారు. ఈ కార్యక్రమంలో ప్రతిష్ఠాత్మక గౌరవ బిరుదులను కూడా ప్రదానం చేశారు. ఉజ్బెకిస్థాన్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని ప్రపంచ వైద్య విద్య, ఆరోగ్య సంరక్షణకు చేసిన కృషిని గుర్తించి అవిసెన్నా అవార్డు, గౌరవ ప్రొఫెసర్ పదవితో సత్కరించింది. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఆర్టీఐ మాజీ కమిషనర్ విజయ్ బాబులకు గౌరవ డాక్టరేట్లు, డాక్టర్ సందీప్ కు గౌరవ ప్రొఫెసర్ పదవిని ప్రదానం చేశారు. జర్మనీ, రష్యా లాంటి దేశాలతో పాటు ఎంబీబీఎస్ చదువుతున్న భారతీయ విద్యార్థులకు ఉజ్బెకిస్థాన్ కీలక గమ్యస్థానంగా ఎదుగుతోందని జీఎస్ఎల్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్స్ ఛైర్మన్ డాక్టర్ గన్ని భాస్కరరావు పేర్కొన్నారు. నాణ్యమైన వైద్యవిద్యకు కేంద్రంగా ఉజ్బెకిస్థాన్ ఖ్యాతిని బలపరుస్తూ, నియో విద్యార్థులలో ఇంత అధిక ఎఫ్ఎంజీఈ ఉత్తీర్ణత శాతం సాధించడంపై ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నియో ఇన్ స్టిట్యూట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ దివ్యా రాజ్ రెడ్డి మాట్లాడుతూ తమ విద్యార్థులు హ్యాట్రిక్ విజయాలు సాధించడం గర్వకారణమని, ఇది ప్రస్తుత, భవిష్యత్ విద్యార్థులకు స్ఫూర్తిదాయకమన్నారు. నాణ్యమైన వైద్య విద్యను ప్రోత్సహించడానికి, ఔత్సాహిక వైద్య విద్యార్థులకు సాధ్యమైనంత ఉత్తమ శిక్షణ, మార్గదర్శకత్వం లభించేలా చూడటానికి నియో నిబద్ధతను ఆమె పునరుద్ఘాటించారు. ఇరుదేశాల మధ్య విద్యాపరమైన, సాంస్కృతిక సంబంధాల్లో కొత్త చరిత్రగా నిలిచిపోతుందని బుఖారా స్టేట్ మెడికల్ ఇనిస్టిట్యూట్ (బీఎస్ఎంఐ) రెక్టార్ ప్రొఫెసర్ షుఖ్రత్ టెసయెవ్ అన్నారు. నియో ఇనిస్టిట్యూట్ , ఏఐజీ ఆస్పత్రులు, జీఎస్ఎల్ ఆస్పత్రుల మధ్య సంబంధాల వల్ల ఇరు దేశాల్లో వైద్యవిద్య భవిష్యత్తు బలోపేతం అవుతోందని తెలిపారు. తాను నియో సంస్థ ప్రయాణాన్ని మూడు దశాబ్దాలుగాను, డాక్టర్ నాగేశ్వరరెడ్డి సేవలను నాలుగు దశాబ్దాలుగాను చూస్తున్నానని, భారతీయ వైద్యవిద్యకు, వైద్యులకు అంతర్జాతీయంగా గుర్తింపు రావడంలో వీరి కృషి అసామాన్యమని ఆర్టీఐ మాజీ కమిషనర్ విజయ బాబు శ్లాఘించారు. స్నాతకోత్సవంలో ఉజ్బెకిస్థాన్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ అధికారులు, బుఖారా స్టేట్ మెడికల్ ఇనిస్టిట్యూట్ ప్రతినిధులు, ఉజ్బెకిస్థాన్ రాయబార కార్యాలయ సభ్యులు పాల్గొన్నారు. వైద్య విద్యలో భారతదేశం, ఉజ్బెకిస్థాన్ మధ్య పెరుగుతున్న సహకారంలో ఈ కార్యక్రమం ఒక ముఖ్యమైన ముందడుగును సూచిస్తుంది. ఎక్కువ మంది భారతీయ విద్యార్థులు తమ స్వదేశంతో బలమైన సంబంధాలను కొనసాగిస్తూనే విదేశాల్లో వారి ఆకాంక్షలను కొనసాగించడానికి మార్గం సుగమం చేస్తుంది.

# అన్ని వర్గాలకు కాంగ్రెస్ పార్టీతోనే న్యాయం జరుగుతుంది

## శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యుడు వి.జగదీశ్వర్ గౌడ్



మాదాపూర్,మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యుడు వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. హైదరాబాద్ అభివృాఎద్ధికి ప్రభుత్వం 2025-26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్లో జీహెచ్ఎంసీకి రూ.3,101.21 కోట్లు నిధులు కేటాయించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో పెద్ద ఎత్తున సంబరాలు జరువుకున్నారు. అనంతరం జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ బీసీ/ఎస్సీ/మైనారిటీలకు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా లబ్ది జరుగుతుందన్నారు. ఎస్సీ వర్గీకరణ, బీసీ బిల్లు శాసనసభలో ఆమోదం పొందడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హాఫీజ్ పెట్ వార్డ్ కార్యాలయంలో కాంగ్రెస్ అధినాయకుడు రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, మంత్రులు భట్టి విక్రమార్క, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, గడ్డం ప్రసాద్, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి చిత్రపటాలకి పాలాభిషేకం చేసి సంబరాలు జరువుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు బాలింగ్ యాదగిరి గౌడ్, పూజారి, కనకమామిడి నరేందర్ గౌడ్, సయ్యద్ సత్తార్ హుస్సేన్, సుదర్శన్, సయ్యద్ తహెర్ హుస్సేన్, జమీర్, శేరిలింగంపల్లి ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు లక్ష్మణ్, రవి, జంగయ్య, బాజి, జోసేఫ్, రవి, సంజు, కమోజీ, కనకారెడ్డి, జలీల్, సురేందర్ గౌడ్, కె.వెంకటేష్, మల్లేష్, పాషా, మౌలానా, దాసు, శంకర్, యూనిస్, ప్రభు గౌడ్, ప్రవీణ్, వెంకటేష్ ముదిరాజ్, దిలీప్, తిరుపతయ్య, ముజీబ్, నవీన్ యాదవ్, యాదగిరి, మహిళలు శిరీష, శ్రావణి, ఆశ, నవమి, అమరావతి, రామలక్ష్మక్, మహాలక్ష్మి, రమాదేవి, అన్నపూర్ణ, చంద్రకళ, పర్వీన్, కృాఎష్ణ వేణి, రేణుక, రాధ, పుష్పాలత, పల్లవి, రాములమ్మ, బుజమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ సేవలను గుర్తు చేసుకుంటున్నారు :డాక్టర్ కోట నీలిమ



అమీర్ పేట, మేజర్ న్యూస్: భారతీయులు నేటికి కూడా మాజీ ప్రధానమంత్రి ఇందిరమ్మ సేవలను గుర్తు చేసుకుంటున్నారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, సనత్ నగర్ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ అన్నారు. గురువారం జరిగిన ఓ కార్యక్రమంలో కోట నీలిమ మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రధానమంత్రిగా తనదైన ముద్ర వేశారన్నారు. మహిళా శక్తికి నిలువెత్తు రూపంగా అభివర్ణించారు. కాంగ్రెస్ మహిళా సాధికారత కోసం ఇందిరా ఫెలోషిప్ పథకాన్ని ప్రారంభించిందన్నారు. దాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహిళా హక్కుల సాధనకు తానెల్లప్పుడూ ముందుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందు శ్రీరంగం, విజయలక్ష్మి, రమణి రెడ్డి, అంజలి యాదవ్, రమాదేవి తదితరులున్నారు.

# ఈనెల 22న గుడిమల్కాపూర్‌లో మూడు చోట్ల చలి వేంద్రాల ఏర్పాటు-చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మండుతున్న ఏండలను దృష్టిలో ఉంచుకుని,నగర శివారు ప్రాంతాలనుంచి గుడిమల్కాపూర్ మార్కెట్‌కు కూరగాయలు,ఆకు కూరలు,పూలను తీసుకువచ్చే రైతుల సౌకర్యార్థం వ్యవసాయ మార్కెట్ యార్డులో మూడు చోట్ల ప్రత్యేకంగా ఈనెల 22వ తేదిన శనివారం చలివేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్ తెలిపారు. ఈ మేరకు ఆయన ప్రత్యేకంగా గురువారం "మేజర్‌న్యూస్"కు పూర్తి వివరాలను వెల్లడించారు. నగరంలో ఏండలు మండిపోతున్నందున, రైతులు, మార్కెట్‌కు కూరగాయలు,పూలు,ఆకుకూరలను కొనుగోలు చేసేందుకువచ్చేవారి దాహార్తిని తీర్చేందుకు ప్రత్యేకంగా తమ పాలక వర్గం తరపున మార్కెట్ యార్డులో మూడు చోట్ల చలి వేంద్రాలను ప్రారంభించి, దాహార్తిని తీర్చేందుకు అన్ని ఏర్పాట్లను శరవేగంగా చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. మండుటెండల్లో మార్కెట్‌కువచ్చే వారికి ఈ చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని, రైతులు, వినియోగ దారులందరు చలివేంద్రాన్ని ఉపయో గించుకుని దాహార్తిని తీర్చుకోవాలని చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్ కోరారు.

# దోమల నివారణకు పౌరులు అభ్యర్థించండి

హైదరాబాద్ మెజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):జిహెచ్ఎంసిలో దోమల నివారణకు చేసే ఫాగింగ్ ఇప్పుడు డిజిటలైజ్ చేయబడింది. ఫాగింగ్ జరిగే ప్రాంతాలు, సమయం వృా ఎధా కాకుండా సమస్య ల ఆధారంగా పరిష్కరించడానికి వీలుగా పౌరులే ఫాగింగ్ కొరకు అభ్యర్థించే విధంగా మై జిహెచ్ఎంసిమొబైల్ యాప్ లో ఫాగింగ్ రిక్వెస్ట్ పెట్టేందుకు వీలుగా వెసులు బాటు కల్పించారు. ఎక్కడైతే ప్రధానంగా దోమల బెడద ఉంటుందో అక్కడ ఏ పౌరుడైన మై జిహెచ్ఎంసి యాప్ లాగిన్ చేసి రిక్వెస్ట్ చేయొచ్చు వారి లొకేషన్ మరియు రిక్వెస్ట్ ఆటోమేటిక్ గా ఆఫీసర్ కి చేరుతుంది. ఎంటమాలజిస్ట్ దాన్ని ఫాగింగ్ వర్కర్ కి అసైన్ చేస్తారు. ఫాగింగ్ చేస్తున్న ఫోటో లాటిట్యూడ్ లాంగిట్యూడ్ తో సహా అప్ లోడ్ చేసి పరిష్కారం అయిపోయిందని అప్డేట్ చేస్తారు. జిహెచ్ఎంసిలో ఉన్న ఫాగింగ్ వర్కర్స్ కు తగినన్ని స్లాట్స్ అందుబాటులో ఉంటాయి. ఒకసారి రిక్వెస్ట్ చేసిన తర్వాత 100 మీటర్ల ప్రాంతం వరకు, వారం వరకు ఆ ప్రాంతం నుంచి రిక్వెస్ట్ రాకుండా నిరోధించబడుతుంది. ఈ ఫాగింగ్ ఆన్ రిక్వెస్ట్ ఫీచర్ ని మై జిహెచ్ ఎంసి యాప్ లో మొదటగా ప్రయోగాత్మకంగా జూబ్లీహిల్స్ సర్కిల్ లో మొదటగా వాడి ఫలితాలను బట్టి తర్వాత మొత్తం జిహెచ్ ఎంసికి విస్తరించనున్నారు .

# క్రాఫ్ట్ అండ్ క్రియేటివ్ ట్రెడిషన్స్ మహిళా ఛాంపియన్లను సెలబ్రేట్ చేసుకున్న స్వదేశ్



హైదరాబాద్, మేజర్ న్యూస్: భారతదేశం యొక్క ప్రధాన హస్తకళా విలాసవంతమైన గమ్యస్థానమైన స్వదేశ్ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ లోని తన ఫ్లాగ్ షిప్ 20,000 చదరపు అడుగుల స్టోర్ లో క్రాఫ్ట్ క్రియేటివ్ ట్రెడిషన్స్ యొక్క మహిళా ఛాంపియన్లను గౌరవించే ప్రత్యేక వేడుకను నిర్వహించింది. నీతా అంబానీ యొక్క దార్శనిక నాయకత్వంలో, స్వదేశ్ భారతదేశ చేతివృాఎత్తుల వారసత్వాన్ని పరిరక్షించడం ప్రోత్సహించడం, మాస్టర్ క్రాఫ్ట్స్ మహిళలకు వారి కళాత్మకతను ప్రదర్శించడానికి వారి స్ఫూర్తిదాయక ప్రయాణాలను పంచుకోవడానికి ఒక వేదికను అందించడం వంటి తన మిషన్ న్ను కొనసాగిస్తుంది. ఈ ప్రత్యేక సమావేశం ఆరుగురు అవార్డు గెలుచుకున్న క్రాఫ్ట్ మాస్టర్లను ఏకతాటిపైకి తెచ్చింది, ప్రతి ఒక్కరూ భారతదేశం యొక్క చేనేత వారసత్వానికి సంరక్షకులుగా ఉన్నారు.

కథ ప్రేరణ కోసం ఒక వేదిక ఉమెన్స్ డే వేడుకలో హర్ సర్కిల్ సిఇఒ తాన్య చైతన్య నిర్వహించిన ఆకర్షణీయమైన ఫైర్ సైడ్ చాట్ జరిగింది, ఇందులో ఆరుగురు ప్రసిద్ధ క్రాఫ్ట్ మాస్టర్లు భారతదేశం యొక్క చేనేత సంప్రదాయాలను సజీవంగా ఉంచడంలో వారి ప్రయాణాలు, సవాళ్లు మరియు ఆవిష్కరణలను పంచుకున్నారు. ఈ సెషన్ కు అపూర్వమైన ప్రేక్షకులు హాజరయ్యారు, వారి కథలకు ఆకర్షితులయ్యారు, సమకాలీన భారతదేశంలో కళానైపుణ్యం యొక్క ప్రాముఖ్యత ను బలపరిచారు. క్రాఫ్ట్ లో భారతదేశపు ప్రముఖ మహిళలను గౌరవించడం ఈ కార్యక్రమం ఆరుగురు అసాధారణ క్రాఫ్ట్ మాస్టర్లను సత్కరించింది, ప్రతి ఒక్కరూ భారతదేశ కళాత్మక వారసత్వానికి వారి నైపుణ్యం సహకారానికి గుర్తింపు పొందారు:

సునేత్రా లాహిరి (పశ్చిమ బెంగాల్) - జాతీయ అవార్డు (డిజైన్ ఇన్నోవేషన్, ఆరి, జర్దోజీ ఎంబ్రాయిడరీ)

డి.శివమ్మ (ఆంధ్రప్రదేశ్) - జాతీయ అవార్డు, తోలుబొమ్మలాట,

ఆరోజు ధనలక్ష్మి (తెలంగాణ) - జాతీయ అవార్డు, సిల్వర్ ఫిలిగ్రీ,

స్వర్ణ చిత్రాకర్ (పశ్చిమ బెంగాల్) - రాష్ట్ర అవార్డు, పట్టచిత్ర కాళీఘాట్ పెయింటింగ్





సుకంటి మెహర్ (ఒడిశా) - జాతీయ అవార్డు, ఇకాత్ వీవింగ్,

ఆశా ఝా (బీహార్) - జాతీయ అవార్డు, మధుబని పెయింటింగ్,

ఈ ప్రఖ్యాత క్రాఫ్ట్ మాస్టర్లలో ప్రతి ఒక్కరూ తన నైపుణ్యాన్ని పెంపొందించుకోవడమే కాకుండా, వారి వారి హస్తకళలలో సంరక్షించడం, మార్గనిర్దేశం చేయడం నూతన ఆవిష్కరణలలో కీలక పాత్ర పోషించారు, భారతదేశం యొక్క చేతితో తయారు చేసిన వారసత్వం భావితరాలకు వర్ధిల్లేలా చూస్తారు

మంగళ్‌హాట్ కిస్తీ చమన్ దర్గాలో చెడిపోయిన మాంసంను నిల్వ ఉంచిన దుకాణంపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడి....

# సుమారు 8లక్షల విలువైన గొర్రె-మేక,పశువుల మాంసం అవయవాల స్వాధీనం.



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మంగళ్‌హాట్ కిస్తీ చమన్ దర్గాలో ఏ టు జడ్ వరకు గొర్రెలు,మేకల మాంసం చెడిపోయిన అవయవాలను నిల్వచేసి, వినియోగదారులకు అమ్ముతూ,వాటిని భుజించిన ప్రజలు తరచుగా అనారోగ్యం పాలుఅవుతున్నట్లు తగిన సమాచారం లభించడంతో సర్కిల్-14 వెటరీనరి డాక్టర్‌తోకల్సి మాంసం అవయవాలను అమ్ముతున్న ఓ నిందితుడిని పట్టుకుని, అతనిదుకాణంనుంచి ఏకంగా 12 టన్నుల మాసం అవయవాలను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ అదనపు డి.సి.పి. అందె శ్రీనివాసరావు తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి....మంగళ్‌హాట్ అమన్‌నగర్ కాలనీకి చెందిన మహ్మద్ ఆఫ్రోజ్ (40),ఇతను ఏ టు జడ్‌వరకు గొర్రెలు,మేకల ఆఫల్ దుకాణంను నడుపుతున్నాడని,ఇతను హోల్‌సేల్ మార్కెట్‌నుంచి తక్కువ ధరకు గొర్రెలు,మేకల పాత,చెడిపోయిన పశువుల మాంసాన్ని కొనుగోలుచేసి,కిస్తీ చమన్ ప్రాంతంలోగల తన దుకాణంలో ఏ టు జడ్ వరకు గొర్రె,మేక మాంసం,పశువుల మాంసం అవయవాలు అమ్ముతుంటాడన్నారు. ఈ అవయవాలను రోజులపాటు నిల్వ ఉంచి,దుర్వాసన వచ్చినప్పటికి, వాటిని ప్రజలకు అమ్ముతుంటాడని,వివాహ వేడుకలకు,విందు కార్యక్రమాలకు,చెడిపోయిన పశు మాంసాన్నికూడ సరఫరా చేస్తుంటాడని ఆయన తెలిపారు. ఈ మాంసంను భుజించిన వారు తరచుగా అనారోగ్యానికి గురిఅయ్యే అవకాశం ఉన్నట్లు,తమకు అందిన విశ్వాసనీయమైన సమాచారం మేరకు గోషామహల్ బల్దియా సర్కిల్-14 వెటర్నరీ విభాగం అధికారితోకల్సి దాడులు నిర్వహించి, నిందితుని పట్టుకుని,అతనివద్దనున్న 12 టన్నుల నిల్వ ఉంచిన,చెడిపోయిన మాంసం అవయవాలను స్వాధీనం చేసుకున్నట్లు అదనపు డి.సి.పి. తెలిపారు. ఈ దాడి కేసులో సౌత్ వెస్ట్ జోన్ ఇన్‌స్పెక్టర్ ఎస్. బాలస్వామి,ఎస్.ఐ. ఎస్. సాయి కిరణ్, వెటర్నరీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్టీసీ కాలనీ – బండ చెరువు బాక్స్ డ్రెయిన్ నిర్మాణ పనులు ప్రారంభం

## –ఎమ్మెల్యేకు వివరించిన ఎస్.ఎన్.డి. పి అధికారులు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని ఆర్.టీ.సి.కాలనీ మెయిన్ రోడ్డు నుండి డాక్టర్ కృష్ణ నగర్ మీదుగా వెళ్లి బండ చెరువు వరకూ బాక్స్ డ్రెయిన్ నిర్మాణానికి ఒక కోటి డెబ్బై లక్షలు మంజూరైన సందర్భంగా త్వరలోనే నిర్మాణ పనులు చేపడతామని ఎస్.ఎన్.డి.పి. ఏ.ఈ.ఈ వశిష్ఠ, డిప్యూటీ ఈ.ఈ సందీప్ తెలిపారు. ఈ మేరకు గురువారం క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని ఎస్.ఎన్.డి.పి అధికారులు కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ...ప్రజాధనంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న ఈ బాక్స్ డ్రైనేజీ నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని సూచించారు. ఈ పనులను అధికారులతో పాటు స్థానికులు కూడా పర్య వేక్షించినప్పుడే, ప్రజలకు ప్రయోజనం జరుగు తుందని, కట్టడాలు కూడా పకడ్బందీగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు, మౌలాలి డివిజ న్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు భాగ్యా నంద్ రావు, జెఏసి నేత వెంకన్న,నాయకులు అమీనుద్దీన్, దినేష్ కుమార్ నవాబ్ తదిత రులు పాల్గొన్నారు.

# 'ఎమ్మెల్యేలూ గ్రంథాలయాల భవన నిర్మాణానికి స్థలం ఇవ్వండి!'

## హైదరాబాద్ గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్ ఉపేందర్‌రెడ్డి విన్నపం!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : నగరంలోని అన్ని నియోజవర్గాల్లో కొత్త గ్రంథాలయాలను ఏర్పాటు చేయాలనేది తన సంకల్పమని హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్ ఉపేందర్ రెడ్డి పేర్కొన్నారు. చిక్కడపల్లిలోని సంస్థ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రతి ఎమ్మెల్యేలకు తాను మెయిల్ చేసానని, ప్రతి నియోజకవర్గంలో 1000గజాల ప్రభుత్వ స్థలం లేదా దాతలు ముందుకు వచ్చి సొంత స్థలాన్ని గాని సంస్థకు విరాళంగా ఇస్తే తాము 3 లేదా 4 అంతస్థుల గ్రంథాలయ భవనాన్ని నిర్మిస్తామని ఛైర్మెన్ ఉపేందర్ రెడ్డి పేర్కొన్నారు. తన పదవీకాలం హయాంలో బీఆర్ఎస్ లేదా కాంగ్రెస్ నేతలు ల్యాండ్ ఇచ్చిన మరుక్షణంలోనే భవననిర్మాణం చేపడ్తామన్నారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో గ్రంథాలయాలకు సరైన భవనాలు లేవని అక్కడి ఎమ్మెల్యే గ్రంథాలయం కోసం స్థలాన్ని ఇస్తే తాము గ్రంథాలయ భవనాన్ని నిర్మించి ఇస్తామన్నారు. చిక్కడపల్లి అశోక్‌నగర్‌లోని సీసీఎల్ లైబ్రరీ నగరంలోనే నెంబర్1 లైబ్రరీ అని ఆనాడు ఏ పుణ్యాత్ముడి సంకల్పించి ఈ స్థలాన్ని ఇచ్చాడో వారి ఆకాంక్షల మేరకు సీసీఎల్ అద్భుత గ్రంథాలయంగా ఏర్పడిందన్నారు. మనకు 2 ఎంపీలు ఉన్నారని, కిషన్‌రెడ్డి సికింద్రాబాద్ ఎంపీ పూనుకుని గ్రంథాలయాల నిర్మాణానికి పూనుకోవాలని సూచిచారు. హైదరాబాధ్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కూడా గ్రంథాలయాల ఏర్పాటుకు ముందుకు రావాలని కోరారు. జనాభానిష్పత్తికి అనుగుణంగా గ్రంథాలయాల నిర్మాణం కావాలని కోరారు. జీహెచ్‌ఎంసీకి గ్రంథాలయాల సెస్‌పై నియంత్రణ వద్దని గ్రంథాలయాలకు ప్రభుత్వం నుండి నేరుగా నిధులు మంజూరు కావాలని కోరారు. వయా జీహెచ్‌ఎంసీనుండి నిధుల బదలాయింపు వద్దని సూచించారు.టెండర్ అధికారం కూడా జీహెచ్‌ఎంసీ చేతుల్లో ఉండటం వల్ల బడ్జెట్ ఎక్కువ ఖర్చు అవుతుందని, గ్రంథాలయ సంస్థకే టెండర్ వేసే అవకాశం ఉండాలని తద్వారా తక్కువ బడ్జెట్‌లో ఎక్కువ అభివృద్ధిని చేసి చూపిస్తామన్నారు. గ్రంథాలయ ఉద్యోగులను త్వరలో సీఎంతో భేటి ఏర్పాటు చేస్తామని 010 పద్దుపై ట్రెజరీ నుండి వేతనాలు కావాలనే డిమాండ్‌ను సాధిస్తామన్నారు. త్వరలోనే సంస్థలో ఉద్యోగుల ఖాళీలను భర్తీస చేస్తామన్నారు. ఈ భర్తీప్రక్రియను సంస్థకే ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఛైర్మెన్ ఉపేందర్‌రెడ్డి కోరారు.
గ్రంథాలయాల డిజిటలైజేషన్‌తో నిరుద్యోగ యువతకు కావాల్సిన పుస్తకలను అందుబాటులో ఉంచే ప్రయిత్నం చేస్తున్నామని, అంధ విద్యార్థులకోసం ప్రత్యేక స్టడీ హాల్ నిర్మాణమవుతుందన్నారు.

# తక్షణమే 42% రిజర్వేషన్లను అమలు చేయాలి

▶▶ స్థానిక సంస్థలు, విద్యా, ఉద్యోగ రంగాల్లో 42% రిజర్వేషన్లు కల్పించాలి......బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షులు రాజారామ్ యాదవ్
▶▶ 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ఉద్యోగ నోటిఫికేషన్లు రావాలి ▶▶ సీఎం నితీష్ కుమార్, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ లను ఆదర్శంగా తీసుకోవాలి ▶▶ 42 శాతం రిజర్వేషన్ అమలుపరిచి బీసీల పట్ల సీఎం రేవంత్ రెడ్డి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి ▶▶ తొమ్మిదవ షెడ్యూల్ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి బీసీలను తప్పుదోవ పట్టిస్తున్నారు ▶▶ 42 శాతం రిజర్వేషన్ అమలు చేయకపోతే తెలంగాణ ఉద్యమ తరహాలో మరో పోరాటం.




సోమాజిగూడ/మేజర్ న్యూస్:రాష్ట్రంలో జరిగిన కులగణన లెక్కల ఆధారంగా బీసీలకు స్థానిక సంస్థల తో పాటు విద్యా ఉద్యోగ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారామ్ యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం ఉదయం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో వివిధ కుల సంఘాలు, బీసీ సంఘాలతో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా..9వ షెడ్యూల్ పేరుతో కేంద్రంపైకి నెట్టడం బీసీలను మోసం చేయడమేనని రాజారాం యాదవ్ ఆరోపించారు. తొమ్మిదో షెడ్యూల్లో చేర్చడం ద్వారా 42 శాతం రిజర్వేషన్లకు రక్షణ కలుగుతుందని అనుకోవడం మూర్ఖత్వం అన్నారు. న్యాయ సమీక్ష పేరుతో సుప్రీంకోర్టు 42 శాతం రిజర్వేషన్లను కొట్టివేస్తే చేతులు దులువు కోవచ్చని..రేవంత్ రెడ్డి చూస్తున్నారని విమర్శించారు. 2007లో వచ్చిన ఐ.ఆర్.కొల్హార్ వర్సెస్ తమిళనాడు రాష్ట్రం కేసును ఈ సందర్భంగా ప్రస్తావించారు. కేవలం బీసీ వర్గాలను మరోసారి మోసగించేందుకే 9వ షెడ్యూల్ పేరుతో కొత్త డ్రామాకు తెరతీసారని అన్నారు. 2023 లో బీహార్ రాష్ట్రంలో నితీష్ ప్రభుత్వం కులగణనను జరిపి 63.33 శాతం బీసీల లెక్కలు తేల్చి..రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేయగా.. రామచంద్రరావు కమిషన్ వేసి మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు బీసీలకు 44 శాతం రిజర్వేషన్లు అమలుపరిచిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రిజర్వేషన్ల అమలు విషయంలో గౌరవ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు లను ఆదర్శంగా తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సూచించారు. బీసీల పట్ల వారికి ఉన్న చిత్తశుద్ధి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నడువుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎందుకు లేదని ప్రశ్నించారు. 29వ జీవో తెచ్చి బీసీ విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిన రేవంత్ రెడ్డి.. రాబోయే ఉద్యోగ నోటిఫికేషన్లలో 42 శాతం రిజర్వేషన్లు అమలు పరిచి తన పాపాలను ప్రాయశ్చిత్తం చేసుకోవాలని అన్నారు. బీసీల పట్ల ముఖ్యమంత్రికి ఏమాత్రం బాధ్యత ఉన్న వెంటనే 42 శాతం రిజర్వేషన్లు అమలు పరచాలని బిసి హిందూ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు సిద్దేశ్వరులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన మీ ప్రకారం కట్టుబడి ఉండకపోతే మరోసారి ఆమరణ దీక్షకు దిగుతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో బీసీ అడ్వకేట్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు లోడంగి గోవర్ధన్ యాదవ్ బీసీ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర నాయకుడు మేకల కృష్ణ బీసీ ఆజాదీ సంగ్ దేశ గాని మహేష్ గౌడ్ అంబేద్కర్ ఆజాది సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొంగర నరహరి ఓయూ జేఏసీ అధ్యక్షుడు డాక్టర్ ఎలిచాల దత్తాత్రేయ విద్యార్థి నిరుద్యోగ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు కొంపల్లి రాజు, ఓయూ జేఏసీ నాయకుడు జక్కుల మధు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ ఈటల రాజేందర్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన రవికుమార్ యాదవ్



కొండాపూర్,మేజర్ న్యూస్ : బిజెపి నాయకుడు, మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్కు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. గురువారం ఆయన పుట్టిన రోజు కావడంతో రవికుమార్ యాదవ్ శామీర్పేట్ లోని ఆయన నివాసానికి శేరిలింగంపల్లి బిజెపి శ్రేణులతో కలిసి ఈటలను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ ఈటెల రాజేందర్ కు సంపూర్ణ ఆయురారోగ్యాలు ఇవ్వాలని భగవంతుడిని కోరుకున్నట్లు తెలిపారు. ఆయన నాయకత్వం మనందరికీ ఎల్లప్పుడూ తోడుగా ఉండాలని భవిష్యత్తులో భారతీయ జనతా పార్టీలో అనేక బాధ్యతలు స్వీకరించి అంచలంచలుగా ఎదగాలని కోరుతున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వసంత్ యాదవ్, వెంకటస్వామి రెడ్డి, నరసింహ చారి, యాదవ రెడ్డి, లక్ష్మణ్ ముదిరాజ్, గణేష్ ముదిరాజ్, రాయల్, సత్యనారాయణ, శివరాజ్, విజేందర్, పట్టాభిరామ్, ప్రభాకర్, విష్ణువర్ధన్ రెడ్డి, రాజు, మొదలగు వారు పాల్గొన్నారు.

# ఇండియా టీన్స్ ఫ్యాషన్ లీగ్ మిసెస్ ఇండియా బ్యూటీ పీగెంట్ 2025 బ్రోచర్ విడుదల




గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి మేజర్ న్యూస్ : భారతదేశంలో తొలిసారిగా తల్లులు వారి పిల్లలు కలిసి ఒకే వేదికపై ఫ్యాషన్ షోలో పాల్గొనే అరుదైన అవకాశాన్ని అందించేందుకు ఇండియా టీన్స్ ఫ్యాషన్ లీగ్ మిసెస్ ఇండియా బ్యూటీ పీగెంట్ 2025 పోటీలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని సమానా కాలేజ్ ఆఫ్ డిజైన్ స్టడీస్ మరియు విబ్జార్ ఎంటర్టైన్మెంట్స్ ఈవెంట్స్ సంయుక్తంగా నిర్వహించబోతున్నాయి.హైదరాబాద్లోని సమానా కాలేజ్ ఆఫ్ డిజైన్ స్టడీస్ ప్రాంగణంలో ఈ పోటీలకు సంబంధించిన బ్రోచర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా విబ్జార్ ఎంటర్టైన్మెంట్స్కు చెందిన మిస్ సుచరిత మాట్లాడుతూ, ఈ పోటీలు సంప్రదాయ బ్యూటీ పోటీలకు భిన్నంగా వివాహిత మహిళల ప్రతిభ, వ్యక్తిత్వ వికాసం, విజయాలను ప్రతిబింబించేలా ఉంటాయని చెప్పారు.సమానా కాలేజ్ ఆఫ్ డిజైన్ స్టడీస్ ఛైర్మన్ మిసెస్ సమానా హుస్సైనీ మాట్లాడుతూ, ఈ ఫ్యాషన్ ఈవెంట్ ద్వారా కుటుంబ సంబంధాలను గ్లామర్ మరియు సాధికారతలతో మరింత బలపరచడమే లక్ష్యమని తెలిపారు. ఈ వినూత్న కార్యక్రమం దేశవ్యాప్తంగా విస్తరిస్తూ, భారతీయ ఫ్యాషన్ పరిశ్రమలో కొత్త బెంచ్మార్క్లను స్థాపించనుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మిస్టర్ మనోజ్ పట్వర్ధన్, మిస్టర్ అభిషేక్ అగర్వాల్, మిసెస్ ప్రీతి అగర్వాల్, ఇతర ఫ్యాషన్ ప్రముఖులు, ఔత్సాహికులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో పాల్గొనదలచిన వారు నేటి నుండి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. దేశవ్యాప్తంగా పలు ప్రధాన నగరాల్లో ఆడిషన్లు ప్రారంభమయ్యాయి. ఫ్యాషన్ నిపుణులు, ప్రఖ్యాత డిజైనర్లు ఇన్ఫ్లుయెన్సర్లు మార్గదర్శకత్వం అందించనున్నారు.



మల్కాజ్గిరి పార్లమెంటు ఎంపీ ఈటల రాజేందర్ జన్మదినం సందర్భంగా కెపిహెచ్బి డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ ప్రీతం రెడ్డి ఈటల రాజేందర్ నివాసం వద్ద వారిని సన్మానించి కేక్ కటింగ్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో కె, పవన్ వర్మ, రాజిరెడ్డి, హుస్సేన్, ప్రశాంత్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

